విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 9, నవంబర్ -2025 8 పేజీలు

ఈనెల 29, 30న వర్క్ షాప్ : సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: నవంబర్ 29, 30వ తేదీలలో జిల్లాలోని మునిసిపల్ నగరపాలక స్థాయి సిపిఐ కార్యదర్శుల వర్క్ షాప్ జరుపుతున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర తెలిపారు. శనివారం నాడు స్థానిక పెన్నా నగర్ నందలి సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గాలి చంద్ర మాట్లాడుతూ జిల్లాలో ఐదు కోట్ల బడ్జెట్ గల మున్సిపాలిటీల నుంచి 100 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టే నగరపాలక సంస్థ వరకు ఏ ఒక్క చోట ప్రజలకు తగినన్ని మౌలిక వసతులు కల్పించడం లేదన్నారు. 15వ ఫైనాన్స్ నిధులు కూడా మగ్గిపోతున్నాయని ఎందుకు వీటిపై ప్రజా ప్రతినిధులు ఇంత నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ప్రతి ఏటా పన్నుల మీద పన్నులు మోపే ఈ ప్రభుత్వం ప్రజల సొమ్మును ఇతర కార్యక్రమాలకు దుర్వినియోగం చేస్తోందన్నారు. ప్రజలకు తాగునీరు, వీధిలైట్లు, రహదారులు, మురుగు నీటి పారుదల అందించలేని స్థితిలో ఇవాళ ఉన్నారన్నారు. కౌన్సిల్ సమావేశాల్లో మాత్రం భారీగా ఖర్చు పెడుతున్నట్లు చూపుతున్నారని వాస్తవానికి ప్రజలు

2లో

లింగాల పోలీస్ స్టేషన్ ఎదుట రైతుల ధర్నా

రైతుల కేబుల్ దొంగతనాలపై ఎంపీ అవినాష్ రెడ్డి ఆగ్రహం

విశాలాంధ్ర - లింగాల : లింగాల మండల పరిధిలో పలు గ్రామాల్లో గత కొన్ని నెల లుగా రైతుల వ్యవసాయ మోటార్ల కేబుల్ వైర్ల దొంగతనాలు విపరీతంగా జరుగు తున్న నేపథ్యంలో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఉదయం రైతు లు కడప ఎంపీ వై.ఎస్. అవినాష్ రెడ్డిని పులివెందులలోని ఆయన నివాసంలో కలిసి తమ గోడును తెలియజేయడంతో వెంటనే స్పందించిన ఎంపీ లింగాల పోలీస్ స్టేషన్ ముందు ఎంపీ అవినాష్ రెడ్డి రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గత కొన్ని నెలలుగా లింగాల మండల పరిధిలో విపరీ తంగా కేబుల్ దొంగతనాలు జరుగుతు న్నాయి. రైతుల మోటార్ కేబుల్స్, స్టార్టర్లు అన్నీ దొంగలు ఎత్తుకెళ్తున్నారు. కనీస మద్దతు ధర కూడా లభించని ఈ పరిస్థి తుల్లో రైతులను ఇలాంటి దొంగతనాలు తీవ్ర తీవ్ర ఆర్థిక ఇబ్బందులలో పడేస్తున్నాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నా అనంతరం ఎంపీ అవినాష్ రెడ్డి లింగాల ఎస్ఐ అనిల్ కుమార్‌తో చర్చించి, మండలంలో జరుగుతున్న కేబుల్ దొంగతనాల వివరాలను సమీక్షించారు. దొంగలను వీలైనంత త్వరగా పట్టుకొని చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా, కేబుల్ వైర్లలోని రాగి వైరును కొనుగోలు చేసే వ్యాపారులను కూడా గుర్తించి వారిపై కేసులు నమోదు చేయాలని ఎంపీ ఆదేశించారు. రైతులకు జరిగిన నష్టాన్ని భర్తీ చేసే దిశగా పోలీసు విభాగం తక్షణ చర్యలు తీసుకోవాలి అని అన్నారు. కోమన్నూతల గ్రామంలో ఒకేరోజు 40 మంది రైతుల మోటార్ కేబుల్స్ దొంగతనానికి గురైన విషయాన్ని ఎంపీ ప్రస్తావిస్తూ ఇలాంటి సంఘటనలు రైతుల భవిష్యత్తును కుదించేలా మారుతున్నాయి. పోలీసులు నిందితులను పట్టుకొని కేబుల్స్ రికవరీ చేసి రైతుల పక్షాన నిలవాలి అని పేర్కొన్నారు. అనంతరం ఎంపీ కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్‌తో ఫోన్‌లో మాట్లాడి లింగాల మండలంలో జరుగుతున్న దొంగతనాలపై ఆయనకు వివరాలు తెలియ

2లో

వాహనాల వెంటపడి పరుగుపెట్టిస్తున్న వీధికుక్కలు

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రంలో కుక్కలు ప్రజలనుతీవ్రభయ భ్రాంతులకు గురిచేస్తున్నాయి.పట్టణం, గ్రామం అనే తేడా లేకుండా గుంపులు, గుంపులుగా రోడ్లపై తిరుగుతూ చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు, సైకిల్, ద్విచక్రవాహన దారులను వెంబడించి పరుగుపెట్టిస్తున్నాయి. వీధికుక్కల స్వైర విహారంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు.రాత్రివేళల్లో రోడ్లపైకి గుంపు గుంపులుగా వచ్చి రోడ్లపై నుంచి వెళ్ళే వారిపై దాడులు చేస్తుండటంతో కుక్కలు కనబడితే చాలు తీవ్రభయాందోళనకు గురవుతున్నారు.

వీధి కుక్కలపై చర్యలు లేవు

కుక్కల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. మండల కేంద్రంలో అధిక సంఖ్యలో రోడ్డు కిరువైపులా మండల కేంద్రంలో చికెన్ షాపులు ఉండడంతో వ్యర్థ పదార్థాలను షాపులో యజమానులు వీధి కుక్కలకు ఆహారంగా వేయడంతో గుంపులు గుంపులుగా ప్రజలను భయభ్రాంతులను గురి చేస్తున్నాయి. వీధులలో సైతం వీధి కుక్కలు అధికంగా ఉండడంతో

2లో

డిప్యూటీ సిఎం కొణిదెల పవన్ కళ్యాణ్‌కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ శనివారం తిరుపతి, చిత్తూరు జిల్లాలలో పర్యటనల సందర్భంగా రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న డిప్యూటీ సిఎంకు రైల్వేకోడూరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ రెండు చేతులు జోడించి పూలబొకె అందజేసి నమస్కారం చేసి సంస్కారానికి నిదర్శనంగా నిలిచారు.డిప్యూటీ సిఎం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ ను భుజం తట్టి ప్రోత్సహించారు.

కర్ణాటక సంగీతం తాత్వికవేత్తభక్త కనక దాసు

ఘనంగా కనకదాసు జయంతి వేడుకలు

విశాలాంధ్ర-మదనపల్లె: అన్నమయ్య జిల్లా రాయచోటిలో కురుబ సంఘం నాయకులు శ్రీ భక్త కనకదాసు 538వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా, రాష్ట్ర కురుబ సంఘం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు జబ్బల శ్రీనివాసులు కనకదాసు చిత్రపటానికి పూలమాలవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక సంగీతం తాత్వికవేత్త పేదల పట్ల ప్రేమాభిమానాలు కలిగినటువంటి శ్రీ భక్త కనకదాస వారిని వేనోళ్ళ కొనియాడారు. అనంతరం అన్నదాన వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు తరిగొండ ఈశ్వరయ్య మాట్లాడుతూ అంతటి మహానుభావుల యొక్క జయంతిని నిర్వహించేటువంటి భాగ్యం కలిగి నందుకు జీవితం ధన్యమని

2లో

కోదండ రాముని దర్శించుకున్న మాజీ మంత్రి సిఆర్‌సి

విశాలాంధ్ర-సిద్దవటం : దేవదాయ శాఖ మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్సీ టిడిపి సీనియర్ నాయకులు రామచంద్రయ్య స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకోవడం జరిగింది. రామచంద్రయ్య ఆయన కుటుంబ సభ్యులకు ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకులు మాజీ రాష్ట్రడైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య, మామిళ్ళ ఈశ్వర య్య స్వాగతం పలకడం జరిగింది. రామచంద్రయ్య సోదరుడు మహేంద్ర మనవరాలుకి పుట్టు వెంట్రుకలు శ్రీ కోదండ రాముని సన్నిధిలో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రికి టిటిడి అధికారులు అర్చకులు స్వాగతం పలకడం జరిగింది.ఈ కార్యక్రమంలో గంగ పేరూరు కృష్ణారెడ్డి, రేవెళ్ల ముని శంకర్ మఠం రాజు బొబ్బిలి రాయుడు తదితరులు పాల్గొన్నారు.

కడప దెబ్బ చంద్రబాబు అబ్బ అనేలా ఉండాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలు చేస్తున్న చంద్రబాబుకు కడప దెబ్బ చంద్రబాబు అబ్బ అనేలా ఉండాలని వైసిపి జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ భాష శనివారం వైసీపీ కార్యాలయంలో వైసీపీ ప్రజా ఉద్యమం" పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఆందోళనలు ఈ నెల 12న అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ప్రజా వ్యతిరేక విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ర్యాలీ అనంతరం అధికారులకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎటువంటి విపత్తు వచ్చిన కూడా తట్టుకునే విధంగా ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని పిపిపి అనే పేరుతో అమ్మేందుకు పూనుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, మాజీ సోషల్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ పులి సునీల్ కుమార్,కార్పొరేటర్ మహమ్మద్ షఫీ, నార్త్ జోన్ అధ్యక్షులు బిహెచ్ ఇలియాస్, జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి శివప్రసాద్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, నగర యువజన విభాగం అధ్యక్షుడు గుంటి నాగేంద్ర, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి రాయల్ బాబు,జిల్లా వాలంటరీ స్పింగ్ వైస్ ప్రెసిడెంట్ రిజ్వాన్,నగర కార్యదర్శి మాస్టర్ అహ్మద్, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వినోద్ కుమార్, కిషోర్,ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

లింగాల పోలీస్ స్టేషన్ ఎదుట రైతుల ధర్నా

(మొదటి పేజీ తరువాయి)

జేశారు. ఎస్ఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ, రెండు రోజుల్లో దొంగలను అదుపులోకి తీసుకొని చట్టప్రకారం చర్యలు చేపడతాం, అని ఎంపీకి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో లింగాల మండలం వైఎస్ఆర్సీపీ కన్వీనర్ బాబూరెడ్డి, పులివెందుల నియోజకవర్గ రైతువిభాగం అధ్యక్షుడు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆలవాలపాటి శ్రీనివాసులు రెడ్డి, మండల యువ నాయకులు అలవలపాటి విజయ్ కుమార్ రెడ్డినాయకులు బాబా ఫక్రుద్దీన్ కోమన్నూతల పుల్లారెడ్డి, కొమ్మా సురేష్ రెడ్డి, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈనెల 29, 30న వర్క్ షాప్ : సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర

(మొదటి పేజీ తరువాయి)

ఈ సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. గ్రామాల నుంచి పట్టణాలకు దాదాపు 40 శాతం పైన వలసలు వస్తున్నారని వారంతా కూడా పన్నుల చెల్లింపుల్లో భాగస్వామ్యం అవుతున్నారని కానీ వీరు ఉంటున్నటువంటి స్లమ్ ఏరియాస్ లలో ఎటువంటి పురోగతి లేదన్నారు. ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే, ఎంపీలు మున్సిపాలిటీలకు గ్రాంట్స్ ను తెస్తున్నామంటూ ప్రకటనలు చేసి ఆ మేరకు తెచ్చారు ఆ నిధులను ప్రజలను పిప్పి చేసి వసూలు చేసిన పన్నులను రెండిటిని పందికొక్కుల్లా పంచుకు తింటున్నారని ఈ దశలో ప్రజల సొమ్ము ప్రజల మౌలిక వసతులకే ఖర్చు చేయాలని సిపిఐ శాఖా కార్యదర్శులకు ఆ రకంగా భవిష్యత్తు పోరాటాలకు సన్నద్ధం చేయడానికి రెండు రోజులు పార్టీ జరిగే వర్క్ షాప్ ఉపయుక్త మవుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి. రామయ్య, పట్టణ కార్యదర్శి పి.సుబ్బరాయుడు, పట్టణ సమితి సభ్యులు శివారెడ్డి, రామకృష్ణ, హరి, పీటర్, సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.

పరుగుపెట్టిస్తున్న వీధికుక్కలు

(మొదటి పేజీ తరువాయి)

స్కూటర్ లిస్టులో ప్రజలు చిన్నపిల్లలు మహిళలపై రిచుకుపడడంతో ప్రజలు భయభ్రాంతులను గురవుతున్నారు ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి వీధి కుక్కలను లేకుండా చేయాలని అనేకమార్లు అధికారులు దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేదు.

కర్ణాటక సంగీతం తాత్వికవేత్తభక్త కనక దాసు

(మొదటి పేజీ తరువాయి)

వారి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శప్రాయంగా ఆదర్శప్రాయంగా తీసుకోవాలని తెలిపారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు కురువ సంఘం నాగేశ్వరరావు మాట్లాడుతూ తాత్వికవేత్త సామాజిక స్పృహ సంగీత కళాకారులు హరికథా పితామహులు అయినటువంటి భక్త కనకదాస జీవితం ఆదర్శనీయమన్నారు. ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అనంతరం అడ్వకేట్ రవిశంకర్ మాట్లాడుతూ ధార్మికవేత్త అయినటువంటి భక్త కనకదాసు జీవితాన్ని ఎల్లవేళలా ప్రతి ఒక్కరూ ఆదర్శ ప్రాయంగా నిలుపుకోవాలనిజీవితాన్ని మన జీవితంలో ఎల్లవేళలా గుర్తుంచుకోవాలన్నారు. మార్గదర్శకంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని కురుబ నాయకులు సుధాకర్, అంకి శెట్టిపల్లి జబ్బల రెడ్డప్ప, మదనపల్లి మడికయుల శివాలయం చైర్మన్ కొప్పల వెంకటరమణ, మురళి కుమార్, రెడ్డన్న, నాగేంద్ర, రమణయ్య, రవి, చంద్ర మోహన్ తదితరులు మరియు సంఘ సభ్యులు అందరూ విరివిగా పాల్గొన్నారు.

కారు బైకు ఢీ ..ఒకరికి గాయాలు కేసు నమోదు పోలీసుల దర్యాప్తు

విశాలాంధ్ర- చిట్వేలి : రాజంపేట చిట్వేలి ప్రధాన రహదారి వద్ద మంగళవారం కారు బైక్ ఢీకొనడంతో ఒక వ్యక్తికి గాయాలయ్యాయి. శనివారం మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాలకు మిట్టపల్లి క్రాస్ రోడ్ వద్ద అదే గ్రామానికి చెందిన మోటార్ సైకిల్ రైడర్ జడ్డ శివయ్య, తన మోటార్ సైకిల్ లో చిట్వేలు టౌన్ వైపు వస్తుండగా ఎదురుగా చిట్వేలే నుండి రాజంపేట వైపు వెళ్తున్న షిఫ్ట్ కార్ దాని డ్రైవర్ దుర్గా శంకర్, అతివేగంగా అజాగ్రత్తగా నడిపి కారుతో యాక్సిడెంట్ చేయగా మోటార్ సైకిల్ తోలుతున్న శివయ్యకు కుడికాలు పాదం నుజ్జు నుజ్జు అయింది తీవ్ర రక్తం స్రావం కావడంతో ఆక్సిడెంట్ విషయం తెలిసిన శివయ్య తండ్రి బంధువులు వెంటనే మెరుగైన వైద్యం కొరకు తిరుపతికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న చిట్వేలి ఏ ఎస్ ఐ యంగయ్య, సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

అలరించిన జిల్లా స్థాయి మాక్ అసెంబ్లీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని జార్జ్ కారోనేషన్ క్లబ్ నందు శనివారం జిల్లా స్థాయి మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.షంషుద్దీన్ ప్రారంభించారు. కడప ఉప విద్యాశాఖ అధికారి జి.రాజగోపాల్ రెడ్డి మరియు ప్రొద్దుటూరు ఉప విద్యాశాఖ అధికారి మీనాక్షి ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతి నియోజకవర్గము నుండి ఒక విద్యార్థిని ఎంపిక చేయుటకై ఈ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులు ఈనెల 26వ తేదీన అమరావతిలో జరిగే రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా నిర్వహించే స్టూడెంట్ అసెంబ్లీ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రతినిధిగా పాల్గొంటారు అన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గం నుండి ఎస్.ఆసిఫా(వైవిఎస్ మున్సిపల్ హైస్కూల్), పులివెందుల నియోజకవర్గం నుండి సలోని (జడ్పీహెచ్ ఎస్ పులివెందుల) పాఠశాల నుండి, కడప నియోజకవర్గం నుండి రాజేశ్వరి (గవర్నమెంట్ హై స్కూల్ గర్ల్స్) కడప, మైదుకూరు నియోజకవర్గం నుండి పి.వీర ఉదయశ్రీ (జడ్పిహెచ్ఎస్ శెట్టివారివారిపల్లి), కమలాపురం నియోజకవర్గ నుండి వి.తేజ నరసింహ చారి (జెడ్పిహెచ్ఎస్ బాయ్స్ కమలాపురం), జమ్మలమడుగు నియోజకవర్గం నుండి ఎం.సంగీత (జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ ఎర్రగుంట్ల), బద్వేల్ నియోజకవర్గం నుండి యోగ వర్షిత (కేజీబీవీ బి కోడూరు) ఎంపికైనట్లు కార్యక్రమం కోఆర్డినేటర్ రాజగోపాల్ రెడ్డి మరియు జిల్లా నోడల్ అధికారి బత్తిని చిట్టిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఎంఈఓలు శోభారాణి సావిత్రమ్మ, మైలవరం ఎంఈఓ చిట్టిబాబు, నేతాజీ సోషల్ క్లబ్ కన్వీనర్ భాస్కరరావు, గురుకుమార్, షాబుద్దీన్, వెంకట్ రాజు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

అఖండజ్యోతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : కార్తీక మాసం 3వ సోమవారం శుభసందర్భంగా శ్రీశ్రీశ్రీ గుండాపురం పెద్ద పీరయ్య కుల్లాయి స్వామి లక్ష్మీదేవి తల్లి అఖండ జ్యోతి పీఠం వద్ద కార్తీక మాస మూడవ సోమవారం 108 జ్యోతులు వెలిగించే శుభ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని పెద్ద పీరయ్య స్వామి కుల్లాయి స్వామి లక్ష్మీదేవి తల్లి ఆశీస్సులు పొందాలని శ్రీశ్రీశ్రీ గుండాపురం పెద్ద పీరయ్య కుళ్లాయస్వామి లక్ష్మీదేవి తల్లి అఖండ జ్యోతి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ పోతులూరయ్య స్వామి తెలియజేశారు. అలాగే బిల్వ వృక్షం ఉసిరి వృక్షం కబంధ వృక్షం వద్ద ప్రతి మహిళా తల్లులు 365 ఒత్తులు జ్యోతి అలాగే చుట్టూ 11 దీపాలతో చుట్టూ జ్యోతులు 11 తాంబూలాలు పెట్టి దీపాలు వెలిగించి స్వామి వారి ఆశీస్సులు అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. కార్తీక మాస శుభ సందర్భంగా శివుని అనుగ్రహం కోసం భక్తి శ్రద్ధలతో నియమనిష్టలతో ఆ జ్యోతి కార్యక్రమంలో పాల్గొని స్వామివారి అనుగ్రహంతో ఆరోగ్యం ఐశ్వర్యం విద్య ఉద్యోగం కళ్యాణం సంతాన ప్రాప్తి కలిగి ప్రతి కుటుంబం నిండు నూరేళ్లు చల్లగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని పెద్ద పీరయ్య స్వామి లక్ష్మీదేవి తల్లి కృపా కటాక్షం పొందాలని వారు ఆహ్వానించారు.

స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించిన రామాంజనేయులును సన్మానించిన మండల విద్యాశాఖ

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : ఈ మధ్యన విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించిన తిరుపతి రామాంజనేయులు శనివారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతపురం గ్రామపంచాయతీ వడ్డేపల్లి కు చెందిన తిరుపతి రామాంజనేయులు దాదాపుగా పది సంవత్సరాల నుంచి లక్కిరెడ్డిపల్లె మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ గా పనిచేస్తూ ఉండేవారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డిఎస్సీ నోటిఫికేషన్ రావడంతో ఎలాగైనా స్కూల్ అసిస్టెంట్ పోస్ట్ సాధించాలనే సంకల్పంతో పగలు తన వృత్తిలో కొనసాగుతూ రాత్రిపూట కష్టపడి చదివి ఉద్యోగాన్ని సాధించారు. తన సేవలను గుర్తించి ఎంఈవో 1 చక్రే నాయక్ , ఎంఈవో 2 వెంకట సుబ్బయ్యలు, జిల్లా ఉపాధ్యాయ సంఘ నాయకులతో మండల ఉపాధ్యాయులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాయ సంఘ నాయకులు శివా రెడ్డి, సూర్యుడు నాయక్, వెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి, హెచ్.శ్రీనివాసులు, జగదీష్ రెడ్డి, బాలసుబ్రహ్మణ్యం, చైతన్య రెడ్డి, ఎంఈవో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య లో పరిశోధన జర్నల్స్ పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-మదనపల్లె: ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో "జెనరేటివ్ ఏఐ టూల్స్ సహకారంతో పరిశోధన జర్నల్స్ మరియు పుస్తకాల నైతిక ప్రచురణ" అనే అంశంపై ఒకరోజు ఫ్యాకల్టీ వర్క్‌షాప్ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. మురళీధర్ కూర్ణి గారు, ఆర్ డి డీన్, ఆనంతలక్ష్మీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, ఆనంతపురం పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్‌లో కళాశాల కరస్పాండెంట్ శ్రీ ఆర్. రామమోహన్‌రెడ్డి గారు, ప్రెసిడెంట్ శ్రీ ఎం. నాగమల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్‌లో డా. మురళీధర్ కూర్ణి మాట్లాడుతూ జెనరేటివ్ ఏఐ టూల్స్ చాట్ జీపీటీ, జెమినీ, కోపైలట్ మొదలైనవి వాడకం వల్ల పరిశోధనా ప్రచురణలో తలెత్తే నైతిక సవాళ్లు, మూలాధార ప్రామాణికత, మరియు నైతిక ప్రచురణ ప్రాముఖ్యత వంటి అంశాలను అధ్యాపకులతో విశ్లేషించారు. ఆదిత్య కళాశాల డైరెక్టర్ డా. ఎస్. రామలింగారెడ్డి గారు మాట్లాడుతూ ఏఐ టూల్స్ వల్ల ప్రచురణ సులభతరం అయినా, పరిశోధకులు వాటిపై పూర్తిగా ఆధారపడకూడదు. నిజమైన పరిశోధన మన విశ్లేషణ సామర్థ్యం, స్వతంత్ర ఆలోచన, మరియు నైతిక దృక్పథంపై ఆధారపడాలి. భవిష్యత్తు తరాలు ఏఐని జాగ్రత్తగా, జ్ఞానపూర్వకంగా ఉపయోగించే విధంగా మారాలని ఆశిస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. రాయుడు పెయ్యాల గారు మాట్లాడుతూ నేటి తరానికి ఏఐ టూల్స్ అందించే సౌలభ్యం ఎంతో ఉన్నప్పటికీ, వాటి వెనుక ఉన్న బాధ్యతా భావం, నిజమైన సమాచార ప్రాముఖ్యత, మరియు అకడమిక్ ఇన్‌టెగ్రిటీ గురించిన అవగాహన కూడా సమానంగా ఉండాలి. పరిశోధన అంటే కేవలం టూల్స్ ఉపయోగించడం కాదు అది ఒక సృజనాత్మక మరియు నైతిక ప్రక్రియ అని తెలిపారు. కళాశాల ఆర్ &డి కన్వీనర్ డా. పి. గంగాధరరెడ్డి మాట్లాడుతూ అధ్యాపకులలో పరిశోధన నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే కాక, వారిలో నైతిక అవగాహనను కల్పించుటకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయి అని తెలిపారు.

కార్తీక మాసం వనభోజనం మహోత్స కార్యక్రమం

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండల పరిధిలోని బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ సమీపంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ నారాయణరెడ్డి భోగేంద్ర స్వాములవారి మఠం నందు వనభోజన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తగ్రేసరులు అందరూ పాల్గొని ఆ పరమశివుని కృపకు పాత్రులు కావాలని ప్రతి ఒక్కరు కులమతాలు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని అవధూత నారాయణరెడ్డి స్వామి వారి భక్త బృందం కమిటీ సభ్యులు తెలిపారు.

యాచకులకు దుప్పట్లు వితరణ

విశాలాంధ్ర - నందలూరు : జిల్లాలో ప్రసిద్దిగాంచిన చారిత్రాత్మక నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయ ఆవరణలో శనివారం నాడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్పెషల్ పోలీస్ ఎస్సై మన్నెం రామమోహన్, జి. వి. సుబ్బరాజు ల వితరణ తో అనాధ యాచకులకు దుప్పట్లు పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై రామ్మోహన్ మాట్లాడుతూ అనాధలకు, వృద్ధులకు శీతాకాలం సందర్భంగా దుప్పట్లు పంపిణీ చేయటం ద్వారా వారికి ఉపయోగ పడగలవు అని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ కుర్రా మణి యాదవ్, ఉప్పు శెట్టి సుధీర్, మోడపోతుల రాము, గురు ప్రసాద్, గంధం గంగాధర్, గండికోట కృష్ణ, తీగల కుంట వెంకటేష్, గుండు సురేష్, కొర్లకుంట సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్సి విద్యార్థులకు వైసీపీ నేతల సంఘీభావం

విశాలాంధ్ర - పులివెందుల: వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా ధర్నా చేస్తున్న ఏఐఎస్సి విద్యార్థులకు వైసీపీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఆమేరకు స్థానిక మినీ సెక్రటేరియట్ ఎదుట శనివారం ధర్నాకు దిగిన విద్యార్థులకు వారు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటీకరణను ఎట్టి పరిస్థితులలోనూ అంగీకరించే ప్రసక్తే లేదన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు టిడిపి విధానాన్ని ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. మద్దతు ప్రకటించిన వారిలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప, వైసిపి నూర్ భాషా సంఘం చైర్మన్ ఓతురు రసూల్, బూత్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి దేరంగుల చంద్రమౌళి, మోటా రాజశేఖర్, శ్రీరాములు ఉన్నారు.

నాటి ఉద్యమాల ఫలితంగానే మదనపల్లి జిల్లా సాకారం

ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం - సీఎం చంద్రబాబు,ఎమ్మెల్యే షాజహాన్ బాషాలకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-మదనపల్లె : నాటి ఉద్యమాల ఫలితంగానే మదనపల్లి జిల్లా సాకారమైందని ఏపీఎస్ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) స్పష్టం చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం జిల్లాల పునర్విభజన సమయంలో మదనపల్లి జిల్లా ఏర్పాటు చేయకుండా ఇక్కడ ప్రజలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. జిల్లాల పునర్విభజన కాకమునుపే మదనపల్లి జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశామన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకత్వంలో తాము జిల్లా సాధనలో భాగస్వాములు కావడం జరిగిందన్నారు. అప్పటి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం జిల్లా సాధన సమితి నాయకులతో పాటు తమపై అక్రమ కేసులు బనాయించి దన్నారు. తనపై ఏడు కేసులు పెట్టిందని ఆరోపించారు. అయినప్పటికీ తాము వెనక్కి తగ్గకుండా పోరాటాలు చేశామన్నారు. అయితే యువగళం పాదయాత్రలో ప్రస్తుతం మంత్రి నారా లోకేష్, ఎన్నికలకు ముందు మదనపల్లి పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మదనపల్లి జిల్లా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నూతన జిల్లాల ఏర్పాటుపై మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసిందన్నారు. మంత్రివర్గ ఉప సంఘం మదనపల్లి జిల్లా ఏర్పాటుకు ఆమోదం తెలపడం హర్షణీయమన్నారు. త్వరలోనే సీఎం చంద్రబాబు నాయుడు మదనపల్లి జిల్లాపై అధికారిక ప్రకటన చేయనున్నారని, దీంతో దశాబ్దాల ప్రజల ఆకాంక్ష నెరవేరనున్నదని వెల్లడించారు. మదనపల్లి జిల్లా ఏర్పాటయితే పరిశ్రమలు ఏర్పాటై, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, వ్యాపార రంగం అభివృద్ధి సాధిస్తుందని వెల్లడించారు. నాడు మదనపల్లి జిల్లాపై వైసీపీ ప్రభుత్వం మాట తప్పితే, నేడు మదనపల్లి జిల్లాను ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వం మాట నిలుపుకుందని ప్రశంసించారు. అంతేకాకుండా స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషా శాసనసభ సమావేశాల్లో మదనపల్లి జిల్లా ఆవశ్యకతపై గళం వినిపించారని కొనియాడారు. చారిత్రాత్మక నేపథ్యం కలిగిన మదనపల్లి జిల్లా ఏర్పాటు కావడం సరికొత్త అధ్యాయమని, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

శరణం అయ్యప్ప

వయో వృద్ధులకు ప్రత్యేక దర్శనం కల్పించాలి

తిరుమల వెంకన్న తరహాలో సదుపాయాలకు విజ్ఞప్తి

ప్రభుత్వం స్పందించాలని వినతి

విశాలాంధ్ర-వేంపల్లి: ఏడాదిలో ఎన్ని గుళ్లు గోపురాలు సందర్శించినా ఎంత మంది దేవుళ్లను దర్శించుకున్నా అయ్యప్ప స్వామిని ఒక్క సారి దర్శించుకోవాలన్న కోరిక భక్తులకు ఉంది. అయ్యప్ప మాలధార కోసం ఎదురుచూసిన భక్తులకు కార్తీకమాసం రానే వచ్చింది. ఈ మాసంలో మాలధారణ చేసిన స్వాములు కేరళ రాష్ట్రంలోని శబరిగిరీశు డిని దర్శించుకోవడం పరిపాటి. అయితే ఏటేటా భక్తుల సంఖ్య అధికమవుతుండటంతో 60ఏళ్ల పైబడిన వయో వృద్ధులలు ఇబ్బందులు ఇబ్బందులు పడుతున్నారు. వయోవృద్ధులకు ప్రత్యేక దర్శనం కల్పిస్తూ తిరుమల వెంకన్న తరహాలో సదుపాయాలు కల్పించాలని భక్తులు కోరుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం కూడా స్పందిం చాలని వారు విజ్ఞప్తిచేస్తున్నారు. ప్రస్తుతం ఎక్కువ మంది ఆన్‌లైన్ దర్శనంపై ఆధారపడటంతో సాధారణ భక్తులు కూడా అంతే సమానంగా ఉన్నారు. దీంతో గంటల తరబడి అయ్యప్ప దర్శనం చేసుకోవాలంటే వృద్దులకు కష్టమవు తోంది. అయ్యప్ప భక్తిలో ఉన్న వయోవృద్ధులు ముం దుండినా శరబిమల యాత్రలో కఠినమార్గం, రద్దీ, నియమ నిబంధనలు వారిని ఆపేస్తున్నాయి.

విషాద సంఘటనతో కనివిప్పు

గతంలో చోటు చేసుకున్న విషాద సంఘటనతో కేరళ ప్రభుత్వానికి కనువిప్పు కలిగింది. 2011 జనవరి 14వ తేదీన మకరజ్యోతి దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో ఇక్కిడి జిల్లా పులిమేడు వద్ద జరిగిన తొక్కిసలాటలో సుమారు 102 మంది భక్తులు మృత్యువాత పడటంతో పాటు మరో 50 మందికి పైగా గాయపడ్డారు. అప్పట్లో ఈ విషాద సంఘటన దేశవ్యాప్తంగా కలిచివేసింది. దీంతో మేల్కొన్న కేరళ ప్రభుత్వం తదుపరి సంవత్సరం సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఆన్‌లైన్ దర్శనం కల్పించింది. ప్రతి రోజు వెయ్యి మంది భక్తులకు అయ్యప్ప దర్శనం కలిగించేలా నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఆన్‌లైన్ బుకింగ్ చేసుకున్న భక్తులు సాధారణ భక్తుల రద్దీతో కలిసిపోతున్నారు.

ప్రభుత్వం స్పందించాలి

శబరిమల అయ్య దర్శనం సమయంలో ప్రభుత్వం స్పందించాలని భక్తులు కోరుతున్నారు. తిరుమల వెంకన్న తరహాలో దర్శనం ఏర్పాటు చేస్తే బాగుంటుందని భక్తులు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంలో అన్ని రాజకీయపార్టీల నాయకులు స్పందించాల్సి ఉంది.

కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

కోళ్లబైలు లో రూ.4.5 కోట్లతో 39 రోడ్లు ఏర్పాటు

కోళ్లబైలు ఇన్చార్జ్ శ్రీనివాసులు నాయుడు

విశాలాంధ్ర-మదనపల్లె: అభివృద్ధి సంక్షేమానికి టిడిపి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, కోళ్లబైలు పంచాయతీలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి పనులు జరిగాయని కోళ్లబైలు టిడిపి ఇన్ ఛార్జ్ రాటకొండ శ్రీనివాసులు నాయుడు పేర్కొన్నారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోళ్లబైలు పంచాయతీలో 14 వేలకు పైగా జనాభా ఉన్నారని, 5 వేల మంది వరకు ఓటర్లు ఉన్నారని, అయితే గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఏ ఒక్క అభివృద్ధి పని జరగలేదన్నారు. ఒక్క రోడ్డు వేయలేదని కాలువ నిర్మించలేదని విమర్శించారు. టిడిపి కూటమి సర్కార్ అధికారం చేపట్టిన 16 నెలల్లో మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ భాష కోళ్లబైలు పంచాయతీ పై ప్రత్యేక దృష్టి సారించి రూ. 4.5 కోట్ల నిధులతో 39 రోడ్లను వేయించడం జరిగిందన్నారు. అంతేకాకుండా కోళ్లబైలులో 12 వీధులకు పైప్ లైన్లు ఏర్పాటు చేసి మంచినీటి సరఫరా చేయడం జరిగిందన్నారు. వైసీపీ హయాంలో నేతలు భూ కబ్జాలకు పాల్పడ్డారని, ప్రభుత్వం వంద ఇళ్లు మంజూరు చేస్తే 200 ఇంటి స్థలాలు ఆక్రమించుకుని అమ్ముకున్నారన్నారు. నిసార్ అహ్మద్ కు చిత్తశుద్ధి ఉంటే వైసీపీ చేసిన అభివృద్ధి ఏంటో చూపించాలని ఛాలెంజ్ చేశారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా కోళ్లబైలు పంచాయతీకి చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు తామెప్పుడూ సిద్ధంగా ఉన్నామని చర్చకు మీరు సిద్ధమా అని సవాల్ విసిరారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని స్థానిక సంస్థల ఎన్నికలలో వైసిపి అడ్రస్ గల్లంతయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాలమాలి శేఖర్, సిబిఎన్.రెడ్డిశేఖర్, జివి నాయుడు, శ్రీనాథ్, రమేష్ రెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిట్స్‌లో మొబిలిటీ డెవలప్మెంట్ పై ఫాకల్టీ డెవలప్మెంట్ కార్యక్రమం



విశాలాంధ్ర-మదనపల్లె: అఖిలభారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటి ఈ) న్యూ ఢిల్లీ వారి సహకారంతో మదనపల్లి సమీపంలోని (మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్)మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ డేటా సైన్స్ విభాగము వారు వారం రోజుల పాటు స్మార్ట్ సిటీ మరియు మొబిలిటీ డెవలప్మెంట్ పై ఫాకల్టీ డెవలప్మెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసినందుకు గాను మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ ఎస్. కుసుమ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ పి. మంజులకు అభినందనలు తెలియచేసారు. ఈ సదస్సుకు సహాయ, సహకారం అందించిన అఖిల భారత సాంకేతిక విద్యా మండలి వారు ఒక లక్ష రూపాయలు నగదు సహకారాన్ని అందించారు. ఈ సహాయ సహకారాలను అందించిన అఖిల భారత సాంకేతిక విద్యా మండలి వారి కి మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీ ఛాన్సిలర్ డాక్టర్ ఎన్. విజయభాస్కర్ చౌదరి, ప్రో ఛాన్సిలర్ ఎన్. ద్వారకనాథ్, వైస్ ఛాన్సిలర్ డాక్టర్ సి. యువరాజ్ కృతజ్ఞతలు మరియు విజయ వంతంగా పూర్తిచేసిన అధ్యాపకులకు అభినందనలు తెలిపారు.

బిఎస్ఎఫ్ జవాన్‌కు సన్మానం

విశాలాంధ్ర-కలికిరి : కలికిరి పట్టణంలో బిఎస్ఎఫ్ జవాన్ ఫిరోజ్‌కు పలువురు సన్మానం చేశారు.ఫిరోజ్ బిఎస్ఎఫ్ జవాన్‌గా దేశంలో అనేక విపత్తుల్లో ఎన్నో సేవా కార్యక్రమాలలో పాల్గొని తనవంతు సహాయ సహకారాలు అందించారు.కోవిడ్ టైంలో ఆయన ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు. అమర్నాథ్ యాత్రలో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిగా, ఆపరేషన్ సింధూర్ వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు వీరోచిత పోరాటాలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం కార్యవర్గ సభ్యులు జి. యుగంధర్ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు మాల తోటి నరేష్,జిల్లా క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు జెట్టి శామ్యూల్, సోషల్ మీడియా కన్వీనర్ భాను ప్రకాష్, యువనాయకులు అఫ్రుద్దీన్, కిషోర్‌కుమార్ రెడ్డి, పాల్గొన్నారు.

యువతలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పట్టుదల పెంచేవే క్రీడలు :ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: యువతలో క్రీడలు ఆత్మవిశ్వాసం నింపడంతో పాటు క్రమశిక్షణ పట్టుదలను పెంచుతాయని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్ క్రీడామైదానంలో శనివారం 35వ సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలో క్వార్టర్ ఫైనల్‌కు చేరాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి క్రీడాకారులతో పరిచయం అంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా శారీరక దృఢతతో పాటు మానసిక ధైర్యం పెంపొందుతుందని, క్రీడలు యువతను సానుకూల దిశగా నడిపిస్తాయని ఆయన అన్నారు. రాష్ట్రంలోని ప్రతి యువకుడు క్రీడల్లో భాగస్వామ్యం కావాలని, ప్రభుత్వం క్రీడాభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. అంతకుముందు ఆయన క్రీడాకారుల పరిచయ కార్యక్రమంలో పాల్గొని వారిని ప్రోత్సహించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి మొత్తం 52 జట్లు పాల్గొనడం విశేషం. పోటీలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర కబడీ అసోసియేషన్ సెక్రటరీ యలమంచిలి శ్రీకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ అర్జున్ రావు, కడప జిల్లా కబడీ అసోసియేషన్ అధ్యక్షులు గురు శేఖర్, సెక్రటరీ వెంకట సుబ్బయ్య, శ్రావణి సునీల్, కడప స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, టిడిపి కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి, నాయకులు తాళ్ళపల్లి వెంకటేశ్వరరెడ్డి, గంగిరెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు, ఓబుల్ రెడ్డి శ్రీనివాసులు వివిధ జిల్లాల క్రీడాకారులు, కోచ్‌లు పాల్గొన్నారు.

సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : కార్పొరేట్ మతతత్వ మనువాద శక్తులను ప్రతిఘటిద్దాం అని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్ అన్నారు. శనివారం పాత రాయచోటిలో ఆ పార్టీ ఆధ్వర్యంలో డిసెంబర్ 6. 7 కడపలో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమానత్వం సౌభ్రాతృత్వం ప్రజాస్వామ్యం వర్ధిల్లే ప్రజల ఆంధ్ర ప్రదేశ్‌ను నిర్మిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ అన్నమయ్య జిల్లా కమిటీ సభ్యులు సిగి చెన్నయ్య ఎం రఘునాథ నాయుడు మహిళా సంఘం నాయకురాలు సుజాత పి రమణ జయసింహ శ్రీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సోలార్ పనులు అడ్డుకున్న రైతులు

విశాలాంధ్ర-గాలివీడు : మండలంలోని తూముకుంట సోలార్ పవర్ ప్లాంట్‌లో జరుగుతున్న పనులను స్థానిక నిర్వాసిత రైతులు శనివారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రైతులు కందుకూరి వెంకటరమణ, గంగయ్య, ఈశ్వరయ్య మాట్లాడుతూ సర్వే నంబర్ 844/1లో తమ అనుభవంలో ఉన్న 4.48 ఎకరాల డీకేటీ భూమిని ప్రభుత్వం 2015లో స్వాధీనం చేసుకుని నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చిందన్నారు. కానీ ఇప్పటివరకు నష్టపరిహారం అందలేదని, అధికారులు మాత్రం పదేళ్లుగా కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఆర్డీవో, తహసీల్దార్‌లకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో శనివారం సోలార్ ప్లాంట్‌లో విద్యుత్ స్తంభాల నిర్మాణ పనులను అడ్డుకున్నామని తెలిపారు. వెంటనే నష్టపరిహారం చెల్లించి తమకు న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేశారు.

కువైట్లో వనభోజ మహోత్సవాలు : కోడినారాయణ

విశాలాంధ్ర-వీరబల్లి : కార్తీక మాసాల శుభ సందర్భంగా తెలుగు వారి పురస్కరించుకొని కువైట్ దేశంలో ఘనంగా వనభోజనం మహోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కోడి నారాయణ, ఉపాధ్యక్షుడు ఆదినారాయణ వారి కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు పాల్గొన్నసుగవాసి యువసేన కంచన రెడ్డిశేఖర్, ముద్దం వెంకటపతి, పరమేష్,డాన్స్ మాస్టర్ వేణు,కుమార్ రాయల్ టీడీపీ పాల ఏకిరి అధ్యక్షుడు శ్రీహరి నాయుడు,టీడీపీ నాయకులు వెంకట్ బుజ్జి,పరిటాల ట్రస్ట్ అధ్యక్షులు నరసింహ తదితరులు హాజరయ్యారు.

భక్త కనకదాస చూపిన బాటలో నడుద్దాం

విశాలాంధ్ర-రాయచోటి:భక్త కనకదాస చూపిన బాటలో నడుద్దామని కురబ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ వల్లిగట్ల వెంకటరమణ, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నాగేంద్ర రాజు పేర్కొన్నారు. రాయచోటి కలెక్టరేట్లో భక్త కనకదాస చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి దామోదర్ రెడ్డి, బీసీ వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం అధ్యక్షులు మనోహర్ రెడ్డి, కురుబ సంఘ నాయకులు రఘునాథ్, జబ్బల శ్రీనివాస్, ఈశ్వరయ్య, అడ్వకేట్ రవి శంకర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

రిమ్స్‌లో ఘనంగా అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవం

విశాలాంధ్ర-కడప : రిమ్స్ జనరల్ హాస్పిటల్ రేడియాలజీ విభాగంలో శనివారం అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ సుశీల, ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రేడియాలజీ ఆవిష్కర్త సర్ విల్హెల్మ్ రాంట్జెన్‌కు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎక్స్‌రేలు ఎలా కనుగొన బడ్డాయి, రేడియాలజీ రంగం అభివృద్ధి ఎలా సాగింది అనే అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను నిర్వహించారు. రేడియాలజీ విభాగంలో అందుబాటులో ఉన్న సేవలను ప్రజలు సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ సుశీల సూచించారు. ఈ కార్యక్రమంలో రేడియాలజీ విభాగాధిపతి డాక్టర్ శారద, అసోసియేట్ ప్రొఫెసర్ రాజేంద్ర నాయుడు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ డేవిడ్, పీజీ విద్యార్థులు, రేడియోగ్రాఫర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లండి

విశాలాంధ్ర-చెన్నూరు : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కమలా పురం నియోజకవర్గం అధ్యక్షులు గుమ్మల్ల సాయికుమార్ రెడ్డికి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. శుక్రవారం తాడేపల్లిలో కమలాపురం నియోజకవర్గం వైసిపి విద్యార్థి విభాగం నాయకుడు గుమ్మల సాయికుమార్ రెడ్డితో జగన్‌తో సమావేశం అయ్యారు. పార్టీ బలోపేతానికి కృషిచేసి వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయడంపై విద్యార్థుల సమస్యలు ఫీజు రీయింబర్స్మెంట్ పై చర్చించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే యువతలో పార్టీ ప్రతిష్ట దెబ్బతినకుండా పార్టీని ముందుకు తీసుకువెళ్లాలని కష్టపడిన వారికి పార్టీలో గుర్తింపు ఉంటుందని తెలిపారు.

గర్భిణీలు రక్తహీనత లేకుండా చూడాలి

విశాలాంధ్ర-బద్వేలు : పట్టణ పరిధిలో గాంధీనగర్‌లో పీఎంఎస్ఎంఎ ప్రోగ్రాం నిర్వహించారు. గర్భవతులకు సంజీవిని హాస్పిటల్ గైనకాలజిస్ట్ కే. శివ లలిత 28 మంది గర్భవతులకు స్కానింగ్ చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. పౌష్టిక ఆహారం పాలు గుడ్లు వేరుశనగ పప్పులు, బెల్లం ఆకుకూరలు,మాంసం తీసుకున్నప్పుడు తల్లి బిడ్డలకు ఆరోగ్యం బాగ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పి శరత్ చంద్ర, సంజీవిని హాస్పిటల్ డాక్టర్ కే. శివ లలిత, సూపర్వైజర్ వి.శివరామిరెడ్డి హెల్త్ అసిస్టెంట్ కే.వెంకటసుబ్బయ్య, ఓపి స్టాఫ్ ఆరోగ్య కార్యకర్తలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్‌టియు నూతన నగర అధ్యక్షులుగా సాదిక్ అలీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడపలోని స్థానిక వి వి ఆర్ ఎస్ టి యు భవన్ కడప నందు కడప అర్బన్, రూరల్ రీజనల్ కౌన్సిల్ మీటింగ్ రీజియన్ కన్వీనర్ అబ్దుల్ వాజిద్ అధ్యక్షతన శనివారం జరిగింది. రాష్ట్రోపాధ్యాయ సంఘం నగర శాఖా అధ్యక్షులుగా ఎస్ సాదిక్ అలీ, ప్రధాన కార్యదర్శిగా టి.సత్యనారాయణ, ఆర్థిక కార్యదర్శిగా శుగుఫ్తా యస్మీన్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా కే సురేష్ బాబు, పరిశీలకులుగా కె. బాల గంగిరెడ్డిలు వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నగర అధ్యక్ష కార్యదర్శులు సాదిక్ అలి,సత్యనారాయణ, మాట్లాడుతు మునిసిపల్ ఉపాధ్యాయ సమస్యలు అన్ని ఒక ప్రణాళిక ప్రకారం ఒక్కొటిగా పరిష్కారిని కై కృషి చేస్తానన్నారు.. ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికై నిరంతరం పోరాటం చేస్తాం అని అన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎస్‌ఎమ్ డి ఇలియాస్ బాషా, జిల్లా ప్రధాన కార్యదర్శులు సంగమే శ్వర్ రెడ్డి, రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ టి.శంకర్ రెడ్డి, నాయకులు బాబు పద్మాకర్, మహబూబ్ బాషా ,సంజీవ్ రాయుడు, నజిబుల్ల, అనిల్,అస్లాం,శివరప్రసాద్,శ్రీ లక్ష్మి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన నల్లారి

విశాలాంధ్ర-కలికిరి :అనారోగ్యంతో బాధపడుతూ, ప్రమాదాల్లో గాయపడిన వారికి సీఎం సహాయ నిధి పేద కుటుంబాలకు భద్రత, భరోసానిస్తుందని పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.కలికిరి మండలం నగిరిపల్లి ఎమ్మెల్యే కార్యాలయంలో పలు రకాల ప్రమాదాల్లో గాయపడి చికిత్స పొంది, అనారోగ్యబారిన పడి ప్రవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు.అర్హులైన వారి కుటుంబ సభ్యులకు సీఎం సహాయనిధి చెక్కులు 56 మందికి గాను 49 లక్షల 23 వేల 195 రూపాయలు చెక్కులను అందజేశారు. దాంతో పాటు టీడీపీ కార్యకర్తలు ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరికి ఒక్కొక్కరికి రూ.5 లక్షలు, ఇద్దరి కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా రూ.10 లక్షలు రెండు చెక్కులను అందజేశారు.

ప్రైవేట్ ఆసుపత్రుల విచారణలో జాప్యం తగదు

జిల్లా వైద్యాధికారుల తీరుపై ఏఐవైఎఫ్ నేత పెద్దుల్లపల్లి ప్రభాకర్ మండిపాటు

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేలు పట్టణంలో అనుమతులు లేని ప్రైవేటు హాస్పిటల్లపై చర్యలు తీసుకోవడంలో జిల్లా వైద్యశాఖ అధికారులు విఫ్లమయ్యారని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ కడప జిల్లా అధ్యక్షులు పెద్దులపల్లి ప్రభాకర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ప్రభాకర్ విలేక రులతో మాట్లాడుతూ.బద్వేలు పట్టణంలో పదుల సంఖ్యలో ప్రైవేట్ హాస్పిటల్లు నిర్వహిస్తున్నప్పటికీ జిల్లా వైద్యారోగ్యశాఖ నుంచి కేవలం 10 హాస్పిటల్‌కి మాత్రమే అనుమతులు ఉన్నాయన్నారు. ఇది తెలిసినప్పటికీ అధికారుల విచారణలో జాప్యం ఎందుకు అని ప్రశ్నించారు. ఏ ఒక్క హాస్పిటల్ కి కూడా అనుమతులు లేకుండా చట్ట విరుద్ధంగా నడుపుతున్నారని పేర్కొన్నారు. ప్రైవేటు హాస్పిటలతో పాటు కంటి ఆసుపత్రులు, డెంటల్ హాస్పిటల్లు, ఫిజియోథెరపీ, ఆర్ఎంపీలు వదులు సంఖ్యలో హాస్పిటల్లు నడుపుతున్నప్పటికీ కేవలం కొన్ని హాస్పిటల్లకు మాత్రమే అనుమతి వుందన్నారు. వీటిపై అధికారులు చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యం ఏమిటని అన్నారు. అనుమతులు లేని ఆసుపత్రులపై చర్యలుతీసుకోకపోతే ఆందోళనలు తప్పవని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ బద్వేలు పట్టణ అధ్యక్షులు మునిరత్నం, డిహెచ్పిఎస్ నాయకులు చంద్రలు పాల్గొన్నారు.

30వ డివిజన్‌లో కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నియోజవర్గం 30వ డివిజన్ పాత బస్టాండ్‌లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ మరియు వైఎస్ఆర్సీపి కోటి సంతకాల ప్రజా ఉద్యమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు సుభాన్‌భాష మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి విద్యావ్యవస్థను సర్వనాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు షఫీ, అక్బర్, మాజీ కార్పొరేటర్ అల్తాఫ్, నందలూరు ఫయాజ్, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ ఇబ్రహీం (మియా) పోల్దాసు కృష్ణమూర్తి, దాసరి శివ, ఫజల్ స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మనిషికి పునర్జన్మ నిచ్చేది రక్తదానం..చైర్మెన్ యర్రగుండ్ల జయప్రకాష్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: అన్ని దానాల్లో కన్నా రక్తదానం అత్యంత గొప్పది, మనిషికి తిరిగి పునర్జన్మ ప్రసాదించేది రక్తమే అని జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్) చైర్మెన్ యర్రగుండ్ల జయప్రకాష్ పేర్కొన్నారు. రక్షణ బ్లడ్ బ్యాంక్ ట్రస్ట్ తిరుపతి వారి అద్వర్యంలో శనివారం శ్రీసాయి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జరిగిన రక్తదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. 18 నుండి 60 సంవత్సరాలు వయస్సు ఉన్న వారు,45 కెజీల బరువు ఉన్నవారు రక్తదానం చేయవచ్చన్నారు. శరీరంలో హిమోగ్లోబిన్ 12.5 గ్రాములు,ఉష్ణోగ్రత 37.5 డిగ్రీల సెంటిగ్రేడ్,నాడి రేటు నిమిషానికి 70-80 కొట్టుకునే వారు రక్త దానానికి అర్హులన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పగడాల వరలక్ష్మి మాట్లాడుతూ అన్నదానం ఒక పూట తృప్తినిస్తే రక్తదానం జీవితాంతం తృప్తినిస్తుందన్నారు. రోడ్డు ప్రమాదాలలో గాయపడ్డ వ్యక్తులకు రక్తం ముఖ్యమన్నారు. రక్తదానం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. రక్తదానంతో మానవత్వాన్ని చాటుదామని పిలుపునిచ్చారు. శ్రీసాయి డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య మాట్లాడుతూ రక్తం తయారు చేసేది కాదు,దాతల ద్వారా మాత్రమే లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ సేవాతత్పరత కలిగి ఉండాలన్నారు. డైరెక్టర్ పి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రాణానికి ఆధారం రక్తం అది అమృతం వలే ప్రాణాన్ని కాపాడుతుందన్నారు. శ్రీసాయి డిగ్రీ కళాశాల సిబ్బంది, విద్యార్థులు రక్తదానం చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పగడాల వరలక్ష్మి కి శ్రీసాయి డిగ్రీ కళాశాల యాజమాన్యం శాలువా కప్పి పూలమాలవేసి మెమెంటో అందజేసి ఘనంగా సన్మానించి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. తిరుపతి రక్షణ బ్లడ్ బ్యాంక్ జనరల్ సెక్రటరీ జీవన్, మైనార్టీ నాయకులు మౌలా పతాన్, విద్యార్థి నాయకుడు మల్లెం హెమంత్ కుమార్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

శ్రీకాంత్ రెడ్డికి సవాల్ విసిరే అర్హత లేదు

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : మాజీ శాసనసభ్యులు శ్రీకాంత్ రెడ్డికి అబద్ధాల శ్రీకాంత్ రెడ్డి అనే బిరుదును రాయచోటి ప్రజలు ఇచ్చారని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. శనివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో గాజుల ఖాదర్ బాషా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతున్న మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని నాలుగు పర్యాయాలు మైనార్టీల ఓట్లతో గెలిచి మైనార్టీలను మభ్యపెట్టి మైనార్టీలకు ఎటువంటి అభివృద్ధి చేయక వారి ఇళ్లకు వెళ్లి శాలువలు కప్పుకొని వారికి మాయమాటలు చెప్పిమైనార్టీలను మోసం చేశారన్నారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పై సవాల్ విసరడము ఆయన అవివేకానికి నిదర్శనం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రోఫా సాంబశివరెడ్డి నాగార్జున రెడ్డి, బసిరెడ్డి, కొండారెడ్డి, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

సుగవాసి ప్రసాద్ బాబు కలిసిన రేనాటి రాఘవేంద్ర వర్మ

విశాలాంధ్ర -రాజంపేట: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలోని టిడిపి ప్రధాన కార్యాలయంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబును శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించడం జరిగిందని బిజెపి కౌన్సిలర్ రేనాటి రాఘవేంద్ర వర్మ ,సాయి నగర్ శివమణి రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు రాజంపేట నియోజకవర్గం లోని పలు సమస్యలపై చర్చించినట్లు తెలియజేశారు. రోజు రోజుకి కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతొందని, ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల తో పాటు అన్ని రకాల ఎన్నికలను కూటమి ప్రభుత్వం ఏకపక్షంగా ప్రజల మద్దతుతో గెలిచి తీరుతుందని రాఘవేంద్ర వర్మ సుగవాసి ప్రసాద్ బాబుకి తెలియజేశారు. ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న వారి అక్రిడేషన్ పాసులను కూడా జారీ చేసేలా కూటమి ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి వారికి అన్ని విధాల న్యాయం జరిగేలా కృషి చేయాలని బిజెపి కౌన్సిలర్, యువ నాయకుడు రేనాటి రాఘవేంద్ర వర్మ, సాయి నగర్ శివమణి రెడ్డి విన్నవించినట్లు తెలియజేశారు. అన్ని సమస్యలను సానుకూలంగా విన్న సుగవాసి ప్రసాద్ బాబు రాజంపేట యువతలో మంచి ఫాలోయింగ్ ఉన్న రాఘవేంద్ర వర్మ, శివమణి రెడ్డి తనను కలవడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. అలాగే మీడియా ప్రతినిధుల కోసం వారు తన దృష్టికి తీసుకువచ్చిన పలు అంశాలపై న్యాయం జరిగేలా చేస్తానని వారికి హామీ ఇచ్చినట్లు సుగవాసి ప్రసాద్ బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆకుల రామకృష్ణ టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయలసీమ అభివృద్ధికి పరితపించిన లింగమూర్తి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నిత్యం కరువు కాటకాలు ఆత్మహత్యలు వలసలు, ఉన్న సిమలో, పాలకులు అధికార దాహం కోసం ఎప్పటికప్పుడు వెనక్కి నెట్టి వేయబడుతున్న రాయలసీమ అభివృద్ధి కోసం లింగమూర్తి పరితపించేవాడని, ఆర్‌సిపి రవిశంకర్ రెడ్డి అన్నారు. శనివారం లింగమూర్తి వర్ధంతి సభ ఆర్‌సిపి రాష్ట్ర కార్యాలయంలో మక్బుల్ భాష అధ్యక్షతన నిర్వహించారు కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు సావంత్ సుధాకర్, ఎస్ డబ్ల్యూ ఎఫ్ మాజీ నాయకులు సిద్దయ్య, అర్‌సిపి నేతలు మడగలం ప్రసాద్, తస్లీమ్, లక్ష్మీదేవి, చాపల సుబ్బరాయుడు, వెంకటేశు, బాల చెన్నయ్య, లోకేష్ రెడ్డి, మునిరెడ్డి, ప్రతాపరెడ్డి, విజయ్, రవి, రాజు, శంకరయ్య కరిమును తదితరులు పాల్గొన్నారు.

నంది పల్లె చెక్ పోస్ట్ ను మైదుకూరు మార్కెట్ యార్డు కు అనుసంధానం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చొరవతో నంది పల్లె సమీపంలోని చెక్ పోస్ట్ మైదుకూరు మార్కెట్ యార్డు కు అనుబంధం,నంది పల్లె సమీపంలోని మార్కెట్ యార్డ్ చెక్ పోస్ట్ గతంలో బద్వేల్ మార్కెట్ యార్డ్ ఆధీనంలో ఉండేది. గతంలో ఎవరు కూడా దానిపై దృష్టి సారించకపోవడంతో బద్వేల్ పరిధిలో కొనసాగేది. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టి సారించి బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోని చెక్ పోస్ట్ తమకు చెందినది కనుక వెంటనే వారిని కాళీ చేపించి ఆ స్థానం లో మైదుకూరు యార్డ్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలనీ అధికారులతో మాట్లాడి మైదుకూరు మార్కెట్ యార్డ్ కు అనుసంధానం చేయంచ్చినారు. నేడు మైదుకూరు మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నందిపల్లె చెక్ పోస్ట్ నిర్మాణం జరుగుతుంది త్వరలో ప్రారంభం అవుతుంది. దీని వల్ల మైదుకూరు మార్కెట్ యార్డ్ కు మరింత ఆదాయం పెరుగుతుంది. మైదుకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపీ రవీంద్ర, డైరెక్టర్లు మరియు సిబ్బంది ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీకృష్ణ జనరల్ సంగీత శిక్షణాలయం ప్రారంభం

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : రాయ చోటి పట్టణం చిత్తూర్ రోడ్డు లోని రాజధాని హోటల్ ఎదురుగా మహేంద్ర ట్రాక్టర్స్ షోరూం పక్కన శ్రీకృష్ణ సంగీత శిక్షణాలయాన్ని చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ గౌతమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ గౌతం మాట్లాడుతూ సంగీతం పట్ల ప్రతి ఒక్కరు అభిరుచిని పెంచుకోవాలని సంగీత జ్ఞానాన్ని ప్రతిఒక్కరు అలవర్చుకోవాలని అన్నారు. ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఎస్. రామాంజనేయులు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో రాయచోటి లో సంగీత శిక్షణాలయం ఏర్పాటు చేసినందుకు మాస్టర్ సురేష్ ను అభినందించారు. సంగీతం మాస్టర్ సురేష్ మాట్లాడుతూ సంగీతం పట్ల ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులకు, కళాకారులకు హార్మోనియం, కీబోర్డ్, తబలా, డోలక్, డప్పు, గాత్ర సంగీతం మొదలైనవి అనుభవజ్ఞులైన సంగీత విద్వాంసులచే నేర్పబడునన్నారు. కళాకారులకు విద్యార్థిని విద్యార్థులకు కళాపోషకులు, కాంట్రాక్టర్ కోడి శ్రీనివాసులు రెడ్డి అన్న వితరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ భజన గురువు తుమ్మల హరినాథ్,చిత్ర కళాకారుడు అభినయ్,రిటైర్డ్ ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, సుబ్రమణ్యం రాజు, శ్రీరాములు, హార్మోనిస్ట్ హరి, నాగరాజా, పార్థసారథి స్వామి, గంగాధర నాయుడు,రంగస్థల కళాకారులు రామకృష్ణ ,సురేంద్ర, నాగభూషణం, హరిదాసు ఉషారాణి,శ్రీధర్, లక్ష్మీరెడ్డి,మల్లీ నాయుడు,రమణ, రాజశేఖర్, నాగయ్యా, తప లిస్టులు నరసింహ శర్మ, నరేష్, ఓబుల్ రెడ్డి, రమణ, గంగరాజు, హరి, పురుషోత్తం,గురప్ప, మల్లికార్జున రెడ్డి తదితర కళాకారులు పాల్గొన్నారు.

అధికారులు పర్యవేక్షణ లోపం

విశాలాంధ్ర- పెద్ద తిప్ప సముద్రం: మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ లోపం వసతి గృహాల్లోని విద్యార్థుల పట్ల శాపంగా మారింది. శాఖ మంత్రుల నుండి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండల స్థాయి అధికారులు ఎంపీడీవో, తాసిల్దార్, మండల విద్యాశాఖ. అధికారులు వారి పరిధిలోని వసతి గృహాలు కస్తూరిబా ఆదర్శ పాఠశాల వసతి గృహాలలో అందుతున్న సౌకర్యాలను పరిశీలించి తీసుకోవాలని ఆదేశాలు ఉన్నాయి. అయితే అధికారులు తూ తూ మంత్రంగా వసతి గృహాలు పరిశీలించి వస్తున్నారు. సౌకర్యాలు విషయంలో విద్యార్థులను అడిగిన దాఖలాలు లేవని విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. %బ% కస్తూరిబా బాలికల వసతి గృహంలో శనివారం ముగ్గురు విద్యార్థినిలకు వైద్య సహాయం అవసరమైంది. దీంతో వసతి గృహంలో పనిచేసే మహిళ తోడుగా విద్యార్థులు కాలినడకన కిలోమీటర్ దూరంలో ఉన్న పిటిఎం లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకుని కాలినడకన వసతి గృహానికి వెళ్లారు. వసతి గృహంలో బాలికలకు వైద్యం అవసరమైతే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలి కానీ ప్రైవేట్ ఆర్ఎంపీల వద్ద చికిత్సలు అందిస్తున్నారు. వసతి గృహ నిర్వాహకులు వారిని వాహనంలో ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్య సేవలు చేయించాల్సి ఉంది. అయితే నిర్వాహకులు బాలికలను కాలినడకన ఆసుపత్రికి వెళుతున్నారు.

ఘనంగా నామకరణ మహోత్సవం

విశాలాంధ్ర-పులివెందుల: వేముల మండలం బచ్చయ్యగారిపల్లెలో ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకటనారాయణ మనుమరాలు, ఏపీ వస్త్రా ప్రగతి సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, కడప జిల్లా మెఘా కంపెనీ మేనేజరు చల్లా సునీల్‌కుమార్, గౌతమి దంపతుల కుమార్తె జగతి నామకరణ మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. నామకరణ మహోత్సవం కార్యక్రమంతో పాటు పెద్దకుమార్తె వర్ణికతో అక్షరాభ్యాసం చేయించారు. పురోహితులు గడియారం కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వేముల జడ్పీటీసీ కోకటం వెంకటబయపు రెడ్డి, వేముల మండల వైకాపా యువ నాయకులు నాగెళ్ళ పవన్ విశ్వేశ్వర రెడ్డి, వైస్ ఎంపీపీ మల్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు మండి మా పీరా చల్లా శ్రీనివాసులు, సుదర్శన్, శివరామ కృష్ణయ్య, అరుణ్, యువ నాయకులు రామిరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి,లాయర్ హరినాథ్ రెడ్డి, కిరణ్ రెడ్డి,గంగిరెడ్డి,రాఘవ రెడ్డి,సుబ్బారెడ్డి, బలిరెడ్డి,చిన్న సుబ్బారెడ్డి,సుదీర్, రమేష్,రాఘువా, మణి కంట,నాగప్ప, సహదేవ,శేఖర్, రాజా పలువురు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

నూతన డి.సి.ఈ.బి కార్యదర్శికి ఘన సన్మానం

విశాలాంధ్ర-పీలేరు: జిల్లా స్థాయి డిస్ట్రిక్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డు (డి.సి.ఈ.బి) కార్యదర్శిగా ఇటీవల నియమితులైన తాటిపర్తి గంగాధరం కు పీలేరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఘన సన్మానం చేశారు. శనివారం సాయంత్రం పీలేరు ఎం.ఆర్.సి కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి లోకేశ్వర్ రెడ్డి మరియు ఉప విద్యాశాఖ అధికారి లోకేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ లోకేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ"జిల్లా స్థాయిలో మన పీలేరు మండలానికి డి.సి.ఈ.బి కార్యదర్శి పదవి రావడం గర్వకారణం. తాటిపర్తి గంగాధరం అనుభవజ్ఞుడైన, క్రమశిక్షణ కలిగిన విద్యావేత్త. ఆయన సమర్థవంతమైన నాయకత్వంలో డి.సి.ఈ.బి మరింత ఉన్నత స్థాయికి చేరుతుందనే నమ్మకం ఉందని అన్నారు. తాటిపర్తి గంగాధరంను ప్రధానోపాధ్యాయులు పూలమాలతో అలంక రించి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు శోభారాణి, రెడ్డప్ప, సురేంద్రనాథ్, నాగరత్నమ్మ, కిరణ్మయి, జైపాల్ రెడ్డి, రేణుక, ఎం.ఆర్.సి సిబ్బంది మురలీధర్ రాజు, అశోక్, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

శ్రీపీఠం మహాలక్ష్మి బంగారు విగ్రహానికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర- పీలేరు: వేలూరు శ్రీపీఠం మహాలక్ష్మి అమ్మవారి బంగారు విగ్రహానికి పీలేరులో ప్రత్యేక పూజలు జరిగాయి. హైదరాబాదులో జరగనున్న కోటి దీపోత్సవ కార్యక్రమానికి శని వారం వేలూరు శ్రీపీఠం మహాలక్ష్మి అమ్మ వారి బంగారు విగ్రహాన్ని అర్చక బృందం తీసుకు బయలు దేరింది. పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పిఏ సత్య కుటుంబ సభ్యుల విజ్ఞప్తి మేరకు, స్థానిక పీలేరు - కడప జాతీయ రహదారిలోని దినకర హోటల్ సమీపంలో కొంత సమయం అమ్మవారి బంగారు విగ్రహ వాహనాన్ని ఆపారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన సూత్రం కిరణ్ కుమార్ శర్మ, శ్రీపీఠం అర్చకులతో కలసి అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యంతో పాటు మహా మంగళహారతి, తీర్థ, ప్రసాదాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పీఏ సత్య దంపతులు, దినకర్ హోటర్ అంజవేయలు దంపతులు, కిరణ్ కుమార్ శర్మ, లలిత దంపతులు, పెద్ద సంఖ్యలో స్థానిక మహిళలు హాజరై భక్తితో అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు.

ఏపీటీఎఫ్ మండల అధ్యక్ష ఎన్నికలు

విశాలాంధ్ర-సంబేపల్లె: అన్నమయ్య జిల్లాలో మండల కమిటీల ఏర్పాటులో భాగంగా జిల్లా అధ్యక్షుడు అబ్బవరం హరిబాబు సమక్షంలో సంబేపల్లె మండల అధ్యక్ష ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషనన్257 యూనియన్ అధ్యక్షులుగా జి.మనోహర్, సెక్రటరీగా కె.సురేష్ బాబు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలో పాల్గొన్న మండల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ అత్యంత బాధ్యతాయుతంగా తమ విధులను నిర్వహిస్తానని తెలియజేశారు. మండలంలో ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయచోటి మండల అధ్యక్షులు మహమ్మద్ అలీ, జిల్లా బాధ్యులు వేణుగోపాల్, గున్నికుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలపాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మురుగునీటిని తొలగించండి

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి పంచాయతీ పరిధిలో చింతలమడుగుపల్లి గ్రామం వెళ్లే దారిలోని మురుగు నీటిని తొలగించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. చింతలమడుగు పల్లె గ్రామా పోలిమేరలో డ్రెయినేజీకు సంబంధించిన మురికి నీరు నిత్యం నిల్వ ఉండడంతో చింతలమడుగుపల్లెకు వెళ్లేటప్పుడు గాని చింతలమడుగు పల్లె నుండి వేంపల్లెకు వచ్చేటప్పుడు గ్రామస్తులు అందరూ మురికి నీటిలోనే కాళు కడుక్కోని రావాల్సిన పరిస్థితి నెలకొంది. ఇంజనీరింగ్ అధికారులు, పంచాయతీ అధికారులు, మండల స్థాయి అధికారుల పని తనంతో పక్కిర్ పల్లెకు చెందిన డ్రెయినేజీ కాలువల్లో నుండి మురికి నీరు అంతా చింతలమడుగుపల్లె గ్రామానికి వెళ్లే పోలిమేరలోని రహదారిలో నిల్వ ఉండడం జరుగుతున్నది. ఎన్నో సార్లు పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రజా సమస్యకు సంబంధించిన మురికి నీటి నిల్వపై దృష్టి పెట్టకుండా అదాయం వచ్చే వాటిపైన దృష్టి పెట్టడం శోచనీయం. ఇంజనీరింగ్ అధికారులకు గాని, పంచాయతీ అధికారులకు గాని నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. గొప్పలు చెప్పుకొనే ఆయా పార్టీల నాయకులు మౌనంగా ఉండడం సిగ్గు చేటు. నాయకులు, అధికారులు ఎప్పుడు అదాయం కోసం వేచి చూడకుండా ప్రజలు పడే ఇబ్బందులపై దృష్టి పెట్టాలని చింతలమడుగుపల్లె ప్రజలు కోరుతున్నారు.

ప్రజా సమస్యలు పరిష్కారమే కూటమి పార్టీ అజెండా

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు నియోజక వర్గం లో ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. కలికిరి మండలం నగిరిపల్లి ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు 'ప్రజా దర్బార్' కార్యక్రమం నిర్వహించారు. ప్రజా సమస్యల పట్ల ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సానుకూలంగా స్పందిస్తూ క్షుణ్ణంగా పరిశీలించారు. వారి వారి మండల, గ్రామ అధికారులతో చరవాణిలో మాట్లాడి ప్రజా సమస్యలకు పరిష్కార మార్గం చూపించాలని సూచించారు. ఏ సమస్య ఉన్న తన వరకు రాకుండా తమ గ్రామ, మండలాల పరిధిలో పరిష్కారం చూపించాలని అధికారులను కోరారు.

విద్యార్థులకు పోలీసుల 'శక్తి' పాఠం

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా యువత భవిష్య త్తుకు భద్రత కల్పించే లక్ష్యంతో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు జిల్లా పోలీసు అధికారులు శక్తి టీమ్ బృందాలతో కలిసి పాఠశాలలు, కళాశాలల్లో వినూత్న అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోషల్ మీడియా దుర్వినియోగం, సైబర్ క్రైమ్ ఉచ్చులు, ఆన్‌లైన్ మోసాలు (వైట్ కాలర్ నేరాలతో సహా) గురించి పోలీసులు వివరంగా తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాల వాడకం వలన వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబం, భవిష్యత్తు నాశనం అవుతుందని వివరించారు. బాల్య వివాహాలు, వాటి శారీరక, మానసిక సమస్యలపై అవగాహన కల్పించారు. మహిళల భద్రత కోసం ఉద్దేశించిన శక్తి యాప్ యొక్క ప్రాముఖ్యత, అత్యవసర సమయాల్లో దాన్ని ఉపయోగించే విధానంపై విద్యార్థినులకు వివరించి ధైర్యం చెప్పారు. పోలీసులు ప్రజలు, విద్యార్థులు జిల్లా భద్రతకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు.

సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-వేంపల్లి: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను వేంపల్లిలోని తెలుగు దేశం పార్టీ యువ నాయకులు యూత్ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కేకును కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షబ్బీర్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి జడ్పీటీసీ నుండి మొదలయి ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా అయి తెలుగు దేశం పార్టీ నేతగా ఆ తర్వాత కాంగ్రెస్‌పార్టీలో ఎంపీగా తన రాజకీయ ప్రస్థానం సాగిస్తూ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోయించారన్నారు. కార్యక్రమంలో వేంపల్లె మండల అధ్యక్షుడు యాసిన్, తెలుగు యువత ఉపాధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, సీనియర్ నాయకులు దొంతు సుబ్బారావు, సీనియర్ నాయకులు భాస్కర్, మహబూబ్ షరీఫ్, సెట్, తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లఘుచిత్ర విశ్లేషణలో విద్యాధరి విద్యార్థి ప్రతభ

విశాలాంధ్ర-పులివెందుల: గుంటూరు నగరంలోని వివిఐటి విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ తెలుగు పండుగలో స్థానికి విద్యాధరి పాఠశాల విద్యార్థి ఆకిబ్ రషీద్ లఘుచిత్ర విశ్లేషణలో ప్రతిభ చూపారు. బాలోత్సవ్ కార్యక్రమంలో భాగంగా శనివారం జరిగిన పోటీలకు ఆకిబ్ హాజరయ్యారు. 7వ తరగతి చదువుతున్న ఆకిబ్ రసీడ్ ద్వితీయ బహుమతి సాధించాడు. ఈ సందర్భంగా సీఈవో భానుప్రకాష్, కరస్పాండెంట్ నాగరాజు, ప్రిన్సిపల్ జాకీర్ హుసేన్‌లు మాట్లాడుతూ వందలాది మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలో తమ విద్యార్థి ప్రతిభ చూపడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ప్రతిభ సాధించిన అకిబ్‌కు పాఠశాల ఉపాధ్యాయ బృందం శుభాకాంక్షలు తెలిపింది.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ.. ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు-చిత్తూరు రోడ్లో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. పీలేరులోని ఇందిరమ్మ కాలనీ లో నివాసముంటున్న మునీశ్వర మేస్త్రి పని నిమిత్తం ఇందిరమ్మ కాలనీ నుంచి పీలేరు కు వెళ్తున్న మునీశ్వర మరియు రాజీవ్ నగర్ కాలనీకి చెందిన యాసిన్ నారాయణ స్కూల్ లో పనిచేస్తున్నాడు, ఎంజె ఆర్ కాలేజ్ నుంచి పీలేరు వెళ్తు చిత్తూర్ రోడ్ లోని ఐటి కాలేజ్ దగ్గరా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని తీవ్ర గాయాలపాలయ్యారు. మేస్త్రి మునీశ్వరకు కుడి కాలుకు తీవ్ర గాయం అయింది. యాసిన్ కుడి చేతికి, గాయాలయ్యాయి, స్థానికులు 108 ద్వారా పీలేరు పోలీస్ లకు సమాచారం ఇవ్వగా తీవ్ర గాయాలైన ఇద్దరిని స్థానిక పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పీలేరు పోలీసులు విచారిస్తున్నారు.

సమసమాజ స్థాపనకు కనకదాస సేవలు ఆదర్శనీయం

- అదనపు ఎస్పీ యం.వెంకటాద్రి

విశాలాంధ్ర-రాయచోటి: సామాజిక సంస్కర్త, గొప్ప కవి శ్రీభక్త కనకదాస జయంతి వేడుకలను అన్నమయ్య జిల్లా పోలీసులు శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు రాయచోటి పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ (పరిపాలన) యం.వెంకటాద్రి ముఖ్య అతిథిగా హాజరై కనకదాస చిత్రపటానికి పూలమాల వేసి, ప్రత్యేక నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనకదాస తన కీర్తనల ద్వారా సమాజంలో పాతుకుపోయిన కుల వ్యవస్థను, అసమానతలను నిర్భయంగా ప్రశ్నించారని, మానవత్వపు విలువలే అత్యున్నతమని చాటిచెప్పారని అదనపు ఎస్పీ తెలిపారు. కనకదాస స్ఫూర్తిని కొనసాగిస్తూ, మన పోలీస్ శాఖ కూడా సమాజంలో ఎలాంటి వివక్ష లేకుండా, అట్టడుగు వర్గాలకు కూడా సత్వర న్యాయం అందించే దిశగా చిత్తశుద్ధితో పనిచేయాలని సిబ్బందికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ (అడ్మిన్) విజె రామకృష్ణ, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని, భక్త కనకదాస సేవలను స్మరించుకున్నారు.

పిపిపి విధానం వల్ల పేద విద్యార్థులకు వైద్యవిద్య దూరం

- ఐసా రాష్ట్ర కార్యదర్శి నాగార్జున

విశాలాంధ్ర-పులివెందుల: ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం (పిపిపి) వల్ల పేద విద్యార్థులు వైద్యవిద్యకు దూరమవుతారని ఆలిండియా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి నాగార్జున ధ్వజమెత్తారు. వైద్యకళాశాలలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్థానిక మినీ సెక్రటేరియట్ ముందు 48 గంటల చేపట్టిన నిరాహార దీక్షలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి) విధానంలో ప్రైవేట్ చేతులకు అప్పగించడం వైద్య విద్యా రంగానికి తీవ్ర నష్టం కలిగిస్తుందన్నారు. నాగార్జున మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలలను 66 సంవత్సరాల పాటు పిపిపి విధానంలో ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నం.590 తక్షణమే ఉపసంహరించుకోవాలని. ప్రభుత్వ సొమ్ముతో కట్టిన మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం ఏంటని ప్రశ్నించారు. పిపిపి వల్ల పేద, మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షలా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసా రాష్ట్ర ఉపాధ్యక్షులుశివకుమార్, లవ్ కుమార్, కడప జిల్లా కో-కన్వీనర్ దినేష్, కమిటీ సభ్యులు నరేష్, పులివెందుల నగర నాయకులు తాయిర్, మహేంద్ర, నాగేశ్వరి, శ్యామల, జ్యోతి, జోష్ణ, నాగవేని తదితరులు పాల్గొన్నారు.

బద్వేల్ చెరువులో గంగకు పూజలు

విశాలాంధ్ర-బద్వేలు: బద్వేలుకు చుట్టుపక్కల గ్రామాలకు వర ప్రసాదీనిఅయినా బద్వేల్ పెద్ద చెరువు పూర్తిస్థాయిలో నీరు చేరి పెద్ద చెరువు నిండి, అలుగు పారాడటంతో, బద్వేల్ మాజీ శాసన సభ్యురాలు విజయమ్మ, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి, శనివారం గంగా దేవి కి పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో బద్వేల్ చెరువు నీరు లేక వెలవెలబోయేదని బ్రహ్మ సాగర్ లో నీరు ఉండిన వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బ్రహ్మ సాగరకు నీటిని నింపి తద్వారా బద్వేల్ నియోజకవర్గం లోని అన్ని చెరువులతోపాటు బద్వేల్ చెరువు కూడా నీటి నింపి రైతులను ఆదుకున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమే అన్నారు. ఎన్ఎస్పి డిఏఎం, చైర్మన్ నీటి సంఘం అధ్యక్షులు, రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు, పాల్గొన్నారు.

అతికారికి ఘన సత్కారం

విశాలాంధ్ర-సిద్దవటం: రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నేత అతి కారి వెంకటయ్యను శనివారం తాడిపత్రిలో సిద్ధవటం ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా పాత్రికేయ సోదరులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించడం జరిగింది.

దాడులకు తెగబడుతున్న బౌబౌలు..
భయందోళనలో ప్రజలు

విశాలాంధ్ర-పులివెందుల: పల్లె నుంచి పట్నందాకా వీధి కుక్కల బెడద పెరుగుతోంది. గ్రామ వీధుల్లోనూ, నగర వీధుల్లోనూ ఇవి సంచరించడం సాధారణ దృశ్యమైపోయింది. కానీ ఇటీవలి కాలంలో ఈ కుక్కల దాడులు మరింత తీవ్రమయ్యాయి. పసిపిల్లలపై, వృద్ధులపై దాడులు జరగడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కుక్క కాటుకి గురైన వారు సమయానికి వైద్యం పొందకపోతే రేబిస్ వంటి వ్యాధులు ప్రాణాంతకమవుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇటువంటి ఘటనలపై దేశ అత్యున్నత న్యాయస్థానం కూడా సీరియస్‌గా స్పందించింది. ప్రభుత్వ పాఠశాలలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి ప్రజా ప్రదేశాలలో వీధి కుక్కలను ఉండనీయవద్దని సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. పట్టుబడిన కుక్కలను తిరిగి అదే ప్రాంతంలో వదలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వాటికి సంతాన నియంత్రణ చికిత్సలు చేయాలని ప్రభుత్వ విభాగాలకు సూచించింది. అయితే కోర్టు ఆదేశాలు ఉన్నా, కింది స్థాయిలో అమలు ఎలా జరుగుతుందనే ప్రశ్న తలెత్తుతోంది. మున్సిపల్ సిబ్బంది కొరత, సరైన శిక్షణ లేకపోవడం, పశువైద్య సిబ్బంది లేమి వంటి కారణాలతో ఈ చర్యలు చాలా చోట్ల ప్రభావవంతంగా కనిపించడం లేదు. ప్రజల భద్రత కోసం కుక్కల నియంత్రణ అత్యవసరమని నిపుణులు చెబుతున్నారు. కుక్కల సంఖ్య పెరిగిపోకుండా శస్త్రచికిత్సలు, ఆహార నియంత్రణ చర్యలు, వసరులు కల్పించడం వంటి చర్యలు తక్షణం చేపట్టాలని సూచిస్తున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలు అమల్లోకి వస్తేనే వీధుల్లో భయంలేని వాతావరణం నెలకొంటుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. లేకపోతే "కుక్క కాటుకు గాయాలు మాత్రమే కాదు, ప్రభుత్వాల నిర్లక్ష్యమే పెద్ద గాయం" అనే ప్రజాభిప్రాయం బలపడే అవకాశం ఉంది. కావున ఇప్పటికైనా వీధి కుక్కల నియంత్రణపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేయాలి

విశాలాంధ్ర-కొండాపురం: శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు విధులు నిర్వహించాలని జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వర్లు సూచించారు. శనివారం నాడు కొండాపురంలోని సర్కిల్ ఆఫీస్, పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్లోని రికార్డులను, సిడి ఫైల్స్ లను పరిశీలించారు. అనంతరం కొండాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజా, సబ్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ రెడ్డి లతో కలిసి పోలీస్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల వివరాలను, రోడ్డు ప్రమాదాల గురించి ఆరా తీశారు. పోలీసులు ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలని ఏ చిన్న సంఘటన జరిగిన వెంటనే స్పందించాలని విధుల్లో అలసత్వం వహించద్దని సూచించారు. నేరాల కట్టడికి ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచాలని పేర్కొన్నారు. ముఖ్యంగా మట్కా, జూదం, బెట్టింగ్ లపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీసుస్టేషన్ కు వచ్చే ప్రతి ఒక్కరి పట్ల గౌరవంగా మెలగాలని, పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

స్థల వివాదం.. పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన వైనం

విశాలాంధ్ర-సంబేపల్లె: నారాయణరెడ్డిపల్లెలో మంచాలమ్మ దేవస్థానం వద్ద స్థల విషయమై గ్రామస్తులు భూ కొనుగోలు దారుడి మధ్య శనివారం వివాదం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న ఎస్ఐ రవికుమార్ జోక్యం చేసుకొని సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని తెలియజేశారు. దీంతో వివాదం సద్దుమణిగింది. రాయచోటికి చెందిన అమర్నాథ్ రెడ్డి అనే వ్యక్తి నారాయణరెడ్డిపల్లె ఆలయ ప్రాంగణంలో స్థలాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపినట్లు పోలీసులు తెలిపారు. స్థలంలో కంచవేసేందుకు రావడంతో ఈ స్థలం ఆలయం సంబంధించిన భూమిని గ్రామస్తులు ఆయనతో వివాదానికి దిగినట్లు తెలియజేశారు. అమర్నాథరెడ్డి స్థలం కొనుగోలు చేసిన విషయం వాస్తవమేనని ఆయనకు ఆ భూమికి సంబంధించిన డాక్యుమెంట్స్ ఉన్నట్లు పోలీసులు తెలియజేశారు. అయితే గ్రామస్తులు మాత్రం ఈ ఆలయం 300 సంవత్సరాల నుండి ఇక్కడ గుడి ఉందని మంచాలమ్మ పూజలు అందుకుంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర పాల ఏకరి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వర నాయుడు, గొడ్డిండ్ల రమణయ్య పూజారిలు మాట్లాడుతూ ఈ దేవాలయ భూములకు సంబంధించి గతంలోసుగువాసి పాలకొండ్రాయుడు గతంలో పోరాడి అమ్మవారికి భూములను ఇప్పించడం జరిగిందని తెలియజేశారు. ఈ విషయం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మంచాలమ్మ భూములు విషయంలో న్యాయం చేస్తామని తెలియజేశారు.

ఎలుగుబంటి దాడికి గురైన వ్యక్తికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-సిద్దవటం: ఇటీవల సిద్ధవటం మండలంలోని చలమారెడ్డి కొట్టాలు గ్రామ సమీపంలో ఎలుగుబంటి దాడికి గురైన ప్రొటెక్షన్ వాచర్‌గా పనిచేసిన గోపాలయ్య కు తక్షణ సాయంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీశాఖ సిబ్బంది మరియు వారి సన్నిహితులు లక్షాపాతిక వేల రూపాయలు సేకరించి మానవతా సహాయంగా డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ వినీత్ కుమార్ మరియు సబ్ డిఎఫ్ఓ స్వామి వివేకానంద చేతుల మీదుగా గోపాలయ్య కుటుంబ సభ్యులకు, గ్రామస్తుల, ప్రజా ప్రతినిధుల సమక్షంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కడప డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ వినీత్ కుమార్ ఐఎఫ్ఎస్ మాట్లాడుతూ నిషేధిత అడవిలోకి ఎవరు ప్రవేశించరాదని, అడవిలోనికి అనుమతించిన మార్గాలలో ప్రజలు ప్రయాణించేటప్పుడు జంతువుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప రేంజ్ ఆఫీసర్ కె ప్రసాద్, సిద్ధవటం ఇంచార్జ్ రేంజ్ ఆఫీసర్ కె.ఓబులేష్, కడప యూనిట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఓబులేష్, ఎఫ్‌బిఓ లు మధు, పెంచల్ రెడ్డి, ఆది విశ్వనాథ్ గ్రామ పెద్దలు ,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వినాయక గ్రాఫిక్స్ ప్రారంభోత్సవంలో కొండారెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక సూపర్ బజార్ రోడ్డు భావన కాలేజ్ ఎదురుగా ద్వార్శల శ్రీనివాస రెడ్డి ఆహ్వానం మేరకు వినాయక గ్రాఫిక్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి పాల్గొన్నారు. అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మల్టీ కలర్ ప్రింటింగ్, ఆఫ్ సెట్ ప్రింటింగ్, ఫ్లెక్స్ ప్రింటింగ్, పెండ్లి పత్రికలు, బిల్లు బుక్కులు, విజిటింగ్ కార్డ్స్, లెటర్ హెడ్స్, కరపత్రములతో పాటు అన్ని రకాల ఆన్లైన్ సేవలను లభిస్తున్నట్లు శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఈవి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్తీక వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: కార్తీక మాసోత్సవాలలో భాగంగా ఆదివారం రాజంపేట మండలంలోని పులపత్తూరు గ్రామ సమీపంలో భక్తిశ్రద్ధలతో క్షత్రియ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా జరిగే కార్తీక వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని క్షత్రియ సంఘం నాయకులు సంగరాజు రవికుమార్ రాజు, గంగరాజు వేంకటేశ్వర రాజు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం రవి ఫ్రూట్ నర్సరీలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని 5 మండలాల నుంచి కార్లలో, బస్సులలో వ్యానులలో సుమారు 3000 మంది క్షత్రియులు పాల్గొంటారన్నారు. రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్ మోహన్ రాజు పిలుపుతో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 30 వేల మంది క్షత్రియులు పాల్గొంటున్నారన్నారు. క్షత్రియ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించే వన మహోత్సవ కార్యక్రమం ఒక ఆధ్యాత్మిక మరియు విహారయాత్రగా మధురమైన రోజుగా చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఆదివారం ఉదయం టోల్ గేట్ దగ్గర ఉన్న అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి బయలుదేరుతామన్నారు. ఈ సమావేశంలో క్షత్రియ సంఘం నాయకులు కంచిరాజు రామరాజు, సంగరాజు శివరాజు, గూడూరు సుబ్రమణ్యంరాజు, ఎన్ఎస్ఆర్, సంకేపల్లి చంద్రశేఖర్ రాజు, గంగరాజు పుష్పలత, ఎన్ శిద్ధిరాజు, గంగరాజు సురేష్ రాజు(చిన్న), కంపరాజు ఆంజనేయరాజు, సాలవ రమణరాజు, దశరధరామరాజు, వెంకటరామరాజు తదితరులు పాల్గొన్నారు.

అక్కల్ రెడ్డి పల్లిలో కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: పోరుమామిళ్ల మండలం అక్కల్ రెడ్డి పల్లి గ్రామంలో కోటి సంతకాల కార్యక్రమానికి .ముఖ్య అతిథిగాహాజరైన పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మాజీ పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు. జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు రాజు భాషా. వైసిపి వాణిజ్య శాఖ కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి. మండల ఉపాధ్యక్షులు చెన్ను రాజశేఖర్. నేలటూరి జయ రామిరెడ్డి. స్థానిక ఎంపీటీసీ రవి. సోషల్ మీడియా కోఆర్డినేటర్ శేఖర్. చిత్త వెంకటసుబ్బారెడ్డి. రాజమోహన్ రెడ్డి. దస్తగిరి. రామయ్య. మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 17 మెడికల్ కళాశాలలో ప్రైవేటుపరం చేస్తూ తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కోటి సంతకాల ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగా అక్కల రెడ్డిపల్లి గ్రామంలో కోటి సంతకాల కార్యక్రమం జరిగింది. జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాల లను. 8480 కోట్ల రూపాయలు మంజూరు చేశారు. అందులో ఐదు మెడికల్ కళాశాలలో ప్రారంభించడం జరిగింది మరి రెండు మెడికల్ కళాశాలలో పులివెందుల. ప్రారంభం సిద్ధంగా ఉండటము. ఎలక్షన్ కోడ్ రావడంతో ప్రారంభానికి నోచుకోలేదు. మిగతా మెడికల్ కాలేజీలో వివిధ దశలో నిర్మాణాలు చేరుకున్నవి ఈ కూటమి ప్రభుత్వంవచ్చిన తర్వాత నిర్మాణాలు నిలిచిపోయాయి. చంద్రబాబు గారు తన అనుచరులకు చౌకగా అప్ప చెప్పేదానికి సిద్ధమయ్యారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ నిలిచిపోయింది ప్రైవేట్ ఆస్పత్రులకు 4వేల కోట్లు బాకీ పడ్డారు. అందువల్ల ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయాయి .గత ప్రభుత్వంలో 1059 రకాల జబ్బులకు ఉంటే. జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత 3257 రకాల జబ్బులను ఆరోగ్యశ్రీలో చేర్చడం జరిగింది. 25 లక్షలు వరకు పెంచడం జరిగింది. ఇప్పుడు సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చదువుచున్నాను విద్యార్థినీ విద్యార్థుల కు. మెడికల్ సీట్లు రావాలన్నా. ప్రైవేటు పరం చేస్తే చాలా అన్యాయం జరుగుతుంది. అందువల్లే కోటి శతకాల కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా తీసుకురావాలని వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజల నుంచి మంచి స్పందన రావడం ప్రజలందరూ ఈ కార్యక్రమానికి హాజరు కావడం తమ నిరసన తెలియజేస్తూ. సంతకాలు పెట్టడం జరుగుచున్నదని నాగార్జున రెడ్డి అన్నారు.

కడప పార్లమెంట్ ఇన్‌ఛార్జిని కలిసిన ఇర్ఫాన్ బాష

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కడప పార్లమెంట్ ఇంచార్జ్ మూసాని శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాద్ లోని ఆయన స్వగృహం నందు ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు నియోజకవర్గానికి సంభందించిన అనేక విషయాల గురించి సుధీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో ఓటుచోరీ ఉద్యమంలో అధ్యధిక సంతకాలు సేకరించినందున ఇర్ఫాన్ బాషాను మూసాని శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో చేసిన కార్యక్రమాల గురించి, చేస్తున్న కార్యాక్రమాల గురించి, భవిష్యత్తు కార్యాచరణ గురించి సుధీర్ఘంగా చర్చించారు. శ్రీనివాస్ రెడ్డి కీలక సలహాలు సూచనలను అందించారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజల సమస్యల మీద ఎప్పటికప్పుడు గళం విప్పాలని, కాంగ్రెస్ పార్టీని ఇంకా బలోపేతం చేసే విధంగా కార్యాచరణ చేసుకొని షర్మిలమ్మను ముఖ్యమంత్రి చేసుకునే ధ్యేయంగా పని చేయాలని కోరారు.

జల్లిపాటి రవికి పిహెచ్‌డి డాక్టరేట్ ప్రధానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తిరుపతి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఆంగ్ల విభాగం పరిశోధక విద్యార్థి జల్లిపాటి రవికి వర్సిటీ డాక్టరేట్ ను ప్రధానం చేసింది "ద ఊవ్ ర ఆఫ్ రాజారావు:యాన్ ఓవర్ వ్యూ" అనే అంశంపై ప్రొఫెసర్ జిఎం సుందర వల్లి హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్ ఇంగ్లీష్ ఏస్వీయూ మార్గదర్శకత్వంలో పరిశోధన గ్రంథాన్ని సమర్పించినందుకు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ మాకు ఈ డాక్టరేట్ రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

విశాలాంధ్ర- మదనపల్లె : అనుమా నాస్పద స్థితిలో మహిళ మృతి చెందడం కలకలం రేపుతోంది. ఈ సంఘటన శనివారం మదనపల్లె మండలంలో వెలుగుచూసింది. తాలూకా ఎస్ఐ చంద్రమోహన్ కథనం మేరకు.. మాలేపాడు పంచాయతీ, నడు మూరికి చెందిన గాలేటి సుధాకర్, సుగుణ (34) దంపతులు మదనపల్లెలోని నీరుగట్టు వారిపల్లెలో మగ్గాలు నేసుకుంటూ జీవనం చేసేవారు. రాత్రి స్వగ్రామంలో జరిగిన కోలాటకు ఇద్దరు వెళ్లారు. ఉదయం గ్రామ సమీపంలోని వ్యవసాయ బావిలో సుగుణ శవమై కనిపించింది. దీంతో కుటుంబ సభ్యులు తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఎంఎంటి ఫంక్షన్ హాల్ ప్రారంభం

విశాలాంధ్ర-పొద్దుటూరు: పట్టణంలోని రామేశ్వరం బైపాస్ గంగమ్మ గుడి ప్రక్కన నూతనంగా ఏర్పాటుచేసిన ఎంఎంటి ఫంక్షన్ హాలును శనివారం ప్రారంభిం చారు. వివాహాధి శుభ కార్యక్రమాలకు, బర్త్ డే ఫంక్షన్లకు, మునిస్వామి గంగమ్మ తల్లి మొక్కుబడులకు ఇవ్వడం జరుగుతుంద న్నారు. ఫంక్షన్ హాల్ లో ఫ్యామిలీ రూమ్స్, విశాలమైన పార్కింగ్, విశాలమైన ఓపెన్ హాల్, వంట సామానులు సైతం అందు బాటులో ఉంచామని మార్తల రాజగోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు తెలిపారు.

గోపాల మిత్రుడే శత్రువయ్యాడు

ఆవు నిండు ప్రాణం బలిగొన్న పశువైద్య శాఖ

విశాలాంధ్ర - బద్వేలు : వ్యవసాయ ప్రధానమైన భారత దేశంలో పశు పోశణ కీలకమైనది అందులోనూ ఆవులను పెంచడం తద్వారా వ్యవసాయానికి అవసరమైన కొడ దూడలు ఉత్పత్తి చేయడం ప్రధానమైన అంశం అంతే కాకుండా హిందూ సంస్కృతిలో గోసంరక్షణ ధార్మికమైనది వాస్తవంగా చెప్పుకోవాలంటే పశు పోసన నేటి సమాజంలో నామమాత్రంగా మారింది. ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి పశు సంవర్ధక శాఖను నిర్వహిస్తున్న క్షేత్రస్థాయిలో ఫలితాలు అందడం లేదు. ఆవులను పెంచుకుంటూ తద్వారా జీవనం చేస్తున్న ఒక కుటుంబం గోపాలమిత్ర నిర్వాకం వల్ల రోడ్డున పడింది గర్భంతో ఉన్న ఆవుకు సరైన వైద్యం చేయకుండా మోతాదుకు మించి ఇంజక్షన్ ఇవ్వడంతో సూటి ఆవు మరణించిన సంఘటన శనివారం తెల్లవారుజామున జరిగింది.

పట్టణంలోని కమలమ్మ కాలనీలో నివాసం ఉంటున్న ఒక కుటుంబం దూడగా ఉన్న గోమాతను కాశినాయన ఆశ్రమం నుండి తెచ్చుకొని సంరక్షించుకుంటూ ఆవుని చేశారు. ఈ క్రమంలో ఆవు గర్భం దాల్చడంతో పశువైద్య శాఖను సంప్రదించారు పూర్తిస్థాయి పశు వైద్య పరిజ్ఞానం లేని స్థానికేతర గోపాలమిత్ర ఓబుల్ రెడ్డినీ సంప్రదించగా శుక్రవారం ఆవుకు అర్లపొట్ట బిగించిందని ఇంజక్షన్లు వేశాడు. ఆవు సూటిదని ఇంజక్షన్లు వేయవద్దని ఆవు యజమానులు కోరినప్పటికీ వారి మాటలను లెక్కచేయకుండా మోతాదుకు మించి ఆవుకి ఇంజక్షన్ ఇచ్చాడు. ఈ సూది మందు వికటించడంతో శనివారం తెల్లవారుజామున ఆవు ఒకసారిగా గిలగిలలాడుతూ ప్రాణాలు వదిలింది. తమ సొంత బిడ్డలా రక్షించుకుంటున్న ఆవు తమ జీవనాధారం అని మిడిమిడి జ్ఞానంతో గోపాలమిత్ర వైద్యం చేసి ఆవు నిండు ప్రాణాలు తీశాడని కుటుంబ సభ్యుల ఆరోపిస్తున్నారు. ఈ అంశంపై పశు సంవర్ధక శాఖ ఏడి వివరణ కోరగా వైద్యం చేసిన సదరుగోపాలమిత్ర ఓబుల్ రెడ్డి తమ పరిధిలోకి రాదని ఈ అంశం తమ దృష్టికి ఎవరు తీసుకురాకపోవడం వలన ఈ దుర్ఘటన జరిగిందని సంబంధిత గోపాలమిత్రతో నోటీసులు జారీ చేసి శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

ఆదర్శ మూర్తి.. శ్రీశ్రీ భక్త కనకదాసు : డీఆర్ఓ విశ్వేశ్వరనాయుడు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : తత్వవేత్త, కవి, సంగీత కారుడు, స్వరకర్త అయిన "భక్త కనక దాసు".. సమాజాన్నే కాక భగ వంతుణ్ణి సైతం మెప్పించిన ఆదర్శ మూర్తి అని.. జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు కొనియాడారు. శనివారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన శ్రీశ్రీ భక్త కనకదాసు జయంతోత్సవ కార్య క్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ భారతీయ తత్వవేత్త, కవి, సంగీతకారుడు, స్వరకర్త అయిన కనక దాసు కర్ణాటక సంగీతం కోసం ఎనలేని సేవ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి వెల్ఫేర్ అధికారులు, బిసి కార్పొరేషన్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కోటి సంతకాలకు ప్రజల మద్దతు :మాజీ ఉప ముఖ్యమంత్రి అంజద్ భాష

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానం పి పి పి కి వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమానికి ప్రజల సంతకాలు చేసేం దుకు అధిక సంఖ్యలో ముందుకు వస్తున్నా రని మాజీ ఉప ముఖ్యమంత్రి అంజద్ భాష అన్నారు. శనివారం కడప నగరంలోని 25వ డివిజన్ బాలాజీ పేట నందు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణకు వ్యతి రేకిస్తూ వైసీపీఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పూర్తిచేసి మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ భాష కు అందజేసిన 25వ డివిజన్ ఇంచార్జ్, జిల్లా అధికార ప్రతినిధి జయచంద్రారెడ్డి, ఈస్ట్ జోన్ మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి రామ్మో హన్ రెడ్డి, ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యురాలు పత్తి రాజేశ్వరి, కార్పొరేటర్ మహమ్మద్ షఫీ, జమాల్ వలి,జిల్లా ఉపా ధ్యక్షులు దాసరి శివప్రసాద్, ఆర్టిఐ విభాగం నగర అధ్యక్షుడు తౌహీద్, రాష్ట్ర మేధావుల విభాగం కార్యదర్శి పోల్ దాస్ కృష్ణమూర్తి, డివిజన్ అబ్జర్వర్ బలరాం, నాయకులు పుల్లయ్య, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసిన చంద్రబాబు :తులసి రెడ్డి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసిందని, అప్పు లు చేయడంలో అటు వైకాపా ప్రభుత్వం, ఇటు టిడిపి కూటమి ప్రభుత్వం దొందు దొందే అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం కడపలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో తులసిరెడ్డి మాట్లా డుతూ గత వైకాపా ప్రభుత్వం శక్తికి మించి అప్పు చేసిందని రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి దించిందని నాడు టిడిపి తో సహా కూటమి పార్టీలు విమర్శించాయన్నారు. ప్రస్తుతం టిడిపి కూటమి ప్రభుత్వం అంతకుమించి అప్పు చేస్తోందని ఆయన అన్నారు. 17 నెలల కాలంలోనే చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం 2 లక్షల 27 వేల కోట్ల రూపాయల అప్పు చేసి ఆల్ టైం రికార్డు సృష్టించిందన్నారు. రాజధాని అమరావతి ప్రాజెక్టు సెల్ఫ్ ఫైనాన్సు ప్రాజెక్టు అని గతం లో చంద్రబాబు పదేపదే చెప్పారు. ఆ మాటలన్నీ నీటిమూటలుగా తేలి పోయాయి. ఈ సమావేశంలో జిల్లా ఉపా ధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, ప్రముఖ సంఘ సేవకుడు సలావుద్దీన్,బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కులాయప్ప, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపా ధ్యక్షులు మైనుద్దీన్,విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి,విద్యార్థి విభాగం జిల్లా మాజీ అధ్యక్షులు మామిళ్ళ బాబు,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ రవుఫ్,రఫీక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్, సునీల్, కమల్ భాష,కోపూరు శ్రీనివాసులు,అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న ,తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, చిన్నకోట్ల నాగరాజు, ఐచర్ రమణ, వేల్పుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో వేతనాలు చెల్లించకపోతే ఆందోళన తప్పదు

విశాలాంధ్ర-కడప : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న సాంకేతిక సహాయకులు, బీఎఫ్టీలు వేతనాల చెల్లింపులో నెలల తరబడి ఆలస్యం జరుగుతుందని, తక్షణ చర్యలు తీసుకోకపోతే ఆందోళనకు దిగే పరిస్థితి తప్పదని హెచ్చరించారు. తమకు సకాలంలో వేతనాలు చెల్లించాలి డిమాండ్ చేస్తూ శనివారం పీడీ కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 4నెలలుగా వేతనాలు చెల్లించక పోవడంతో కుటుంబ పోషణ కష్టంగా ఉందని ప్రభుత్వం స్పందించి వేతనాలు చెల్లించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం జిల్లా సాంకేతిక సహాయకుల సంఘ అధ్యక్షుడు కూనప మునిశేఖర రాజు, ప్రధాన కార్యదర్శి పెంచలయ్య, ఖజాంచీ ప్రసాద్, జిల్లాలోని అన్ని మండలాల టెక్నికల్ అసిస్టెంట్లు, బీఎఫ్టీలు పాల్గొన్నారు.

సిబిఐటిలో శాటిలైట్ ప్రయోగం

విశాలాంధ్ర-పొద్దుటూరు: చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ కాలేజీ విద్యార్థులతో హీలియం బెలూన్ ద్వారా భూ వాతావరణంలో కలిగే మార్పులను కను గొనేందుకు శాటిలైట్ ప్రయోగం శనివారం కళాశాల ఆవరణంలో కళాశాల కరస్పాం డెంట్ జయచంద్రారెడ్డి, ఇస్రో ఓపివి రాధాకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులు శాటిలైట్ ప్రయోగం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా కళాశాల కరస్పాండెంట్ జయచం ద్రారెడ్డి మాట్లాడుతూ మా కళాశాల విద్యా ర్థులు 35 మంది కలిసి హీలియం బెలూన్ ద్వారా భూ వాతావరణంలోని పరిస్థితులను అధ్యయనం చేయడానికి శాటిలైట్ ఉపయో గపడుతుందన్నారు. దాదాపు 25 నుండి 35 కిలోమీటర్ల ప్రయాణం చేసి వాతావరణంలో కలిగే మార్పులను అధ్యయనం చేస్తుందని అన్నారు. ఈ ప్రయోగాన్ని పరిశీలించిన ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధి సద్దాఫ్ హుస్సేన్ వరల్డ్ రికార్డుల నమోదుకు ప్రతిపాదనలు పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.శృతి, ఏవో శ్రీనివాసులు రెడ్డి, కే.ప్రసన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో ముక్కా వరలక్ష్మి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని చిన్న ఓరంపాడు దిగువపల్లి గ్రామం నందు సీతాలక్ష్మణ,హనుమ సమేత శ్రీరామ చంద్రస్వామి విగ్రహా ప్రతిష్ట మహొత్సవం శుభ సందర్భంగా గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు శనివారం కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి కార్యక్రమంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి దర్శించుకున్నారు. ఆలయ కమిటి వారు ముక్కా వరలక్ష్మి కి దేవుని శాలువా కప్పి సన్మానించి తీర్ద ప్రసాదాలు అందజేసి భక్తిని,అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగమాల విశ్వనాధ రెడ్డి, మహెంధర్ రెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, పొన్నాటి వాసుదేవరెడ్డి, నాగా శివశంకర్ రెడ్డి,గ్రామ పెద్దలు,ప్రజలు విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు.